



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com


19వ వసంతంలోకి ...

## గ్రేటర్ హైదరాబాద్

ఆదివారం 25 జనవరి 2026 పేజీలు 13


# నేరేడ్‌మెట్‌లో ఘనంగా బొడ్రాయి పండుగ

**గ్రామ దేవతల ఆశీస్సులతో ప్రతి ఇంటా సిరిసంపదలు : ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి**



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : గ్రామ దేవతల ఆశీస్సులు ఉంటే ప్రతి ఇంట సిరిసంపదలు, సుఖసంతోషాలు వెల్లివిరు స్తాయని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. శనివారం నేరేడ్ మెట్ గ్రామ బొడ్రాయి పండుగ ఏకాదశ వార్షికోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై నారు. ప్రత్యేక పూజకు విచ్చేసిన ఎమ్మెల్యేకు, గ్రామ పెద్దలు, బొడ్రాయి కమిటీ సభ్యులు పూర్ణ కుంభంతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, నేరేడ్ మెట్ గ్రామ ప్రజలకు బొడ్రాయి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అనాధిగా వస్తున్న మన ఆచారా లు, సంస్కృ తి చాలా గొప్పవన్నారు. వీటిని భవిష్యత్ తరాలకు తెలియ జేయడానికి పండుగలు, ఉత్సవాలను మరింత ఘనంగా జరుపుకోవాల్సిన అవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ఇలాం టి కార్యక్రమాలకు ఎల్లవేళలా తన వంతు సహకారం ఎల్ల ప్పుడూ ఉంటుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. గ్రామాల్లో బొడ్రాయి ప్రతిష్టాపన

మిగతా 2లో

## నాంపల్లిలో ఫర్నిచర్ దుకాణంలో అగ్నిప్రమాదం

- నాంపల్లి ప్రమాదం.. సకాలంలో స్పందించిన జలమండలి
- సిబ్బందిని అభినందించిన ఎండీ అశోక్ రెడ్డి








హైదరాబాద్ మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి): శనివారం నాంపల్లిలో ఓ ఫర్నిచర్ దుకాణంలో అగ్నిప్రమాదం సంభవించిందని తెలంగాణ ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ కి వచ్చిన సమాచారాన్ని వాళ్ళు.. జల మండలి ప్రధాన కార్యాలయానికి వాటర్ ట్యాంకర్లు కోసం సమాచారం ఇచ్చారు.వెంటనే స్పందించి రెడ్ హిల్స్ డివిజన్ 4 జీఎంను అప్రమత్తం చెయ్యడంతో... ఇప్పటివరకు రెడ్ హిల్స్, బొగ్గుల కుంట ట్యాంకర్ ఫిల్లింగ్ స్టేషన్ నుంచి ప్రస్తుతం 5 ట్యాంకర్లతో 12 ట్రిప్పులు సరఫరా చేశారు.. ఇంకా మరికొన్ని ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తున్నారు. ఘటన స్థలంలో ఇద్దరు మేనేజర్లు పోలీస్, ఫైర్ అధికారులతో సమన్వయంతో మంటలను ఆర్పడానికి ప్రయత్నిస్తున్నారు. సకాలంలో స్పందించిన జీఎం, మేనేజర్లను జలమండలి సిబ్బంది, అధికారులను ఎండీ అశోక్ రెడ్డి అభినందించారు.అలాగే లైన్ డిపార్ట్మెంట్ లతో సమన్వయంతో మంటలు అదుపులోకి వచ్చేంతవరకు ట్యాంకర్ల లతో నీటి సరఫరా కొనసాగించాలని అధికారులను ఆదేశించారు

# 64 చెరువులు సుందర శోభిత వనాలుగా తీర్చిదిద్దుతున్నాము

**ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ**



హాఫీజ్ పెట్,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని 64 చెరువులను సుందర శోభిత వనాలుగా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు.శనివారం హాఫీజ్?పేట్ డివిజన్ పరిధిలోని కైదమ్మ కుంట చెరువు, మియాపూర్ లోని పటేల్ చెరువు, గుర్నాథం చెరువు, మక్తా మహబూబ్ పేట్ లోని పెద్దకుడి చెరువులను నెక్సస్ సెలెక్ట్ మాల్స్ కంపెనీ వారి సి ఎస్ ఆర్ ఫండ్స్ ద్వారా మల్లిగవాడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్వచ్ఛందంగా చేపట్టనున్న చెరువు పునరుజ్జీవనంలో భాగంగా సుందరీకరణ, పునరుద్ధరణ పనులను పరిశీలించారు.అనంతరం ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ నెక్సస్ సెలెక్ట్ మాల్స్ కంపెనీ వారి సిఎస?ర్ ఫండ్స్ ద్వారా మల్లిగవాడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చెరువులకు పునర్జీవనం లో భాగంగా సుందరీకరణ పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు. మురుగు నీరు చెరువులో కలవకుండా ప్రత్యేకంగా చెరువు చుట్టూ నిర్మించే మురుగు నీటి కాల్వ నిర్మాణం అలుగు మరమ్మత్తులు, చెరువు కట్ట బలోపేతం చేస్తున్నామని తెలిపారు.కుడి కుంట చెరువులో పేరుకుపోయిన గుర్రపు డెక్క తొలగించమని చెరువును తర్వలోనే సుందరీకరిస్తామని అన్నారు. కాలనీ వాసులు కూడా సహకరించి చెరువుల వద్ద చెత్తాచెదారం వేయకుండా శుభ్రంగా ఉంచుకోవాలని ఎమ్మెల్యే సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు బాలింగ్ గౌతమ్ గౌడ్ ,సిఎస?ర్ ఐటీ సంస్థ ప్రతినిధి చైతన్య కాలనీల అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బోయిన్‌పల్లిలో ఉచిత బేసిక్ బ్యూటీషియన్ కోర్సు

హైదరాబాద్: భారత ప్రభుత్వ సంస్థ NIMSME ఆధ్వర్యంలో మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో Sreeyas Beauty Parlour & Beauty Academy, Bowenpallyలో ఉచిత బేసిక్ బ్యూటీషియన్ కోర్సు నిర్వహించబడుతోంది.ఈ కోర్సు ద్వారా 25 మంది మహిళలకు ఉచిత శిక్షణ అందించబడుతుంది. కోర్సు వ్యవధి ఒక నెల కాగా, శిక్షణ పూర్తయిన అనంతరం ప్రభుత్వ ధ్రువీకరణ పత్రం అందించబడుతుంది.ఈ శిక్షణకు దరఖాస్తు చేసుకునే మహిళల వయస్సు 18 నుండి 45 సంవత్సరాల మధ్య ఉండాలి. కనీస విద్యార్హతగా 10వ తరగతి అవసరం.ఈ కోర్సుకు సంబంధించి ఫిబ్రవరి 9 మరియు ఫిబ్రవరి 18 తేదీల్లో రెండు బ్యాచ్‌లు ప్రారంభమవుతాయి. ఆసక్తి గల మహిళలు వివరాల కోసం Sreeyas Beauty Academy, Bowenpallyను సంప్రదించవచ్చని యాజమాన్యం తెలిపింది. సంప్రదించు నంబర్: 9989610703

## ఒక్క కాల్ దూరంలో పోలీస్

- ఆడబిడ్డలకు అండగా వినూత్న ఆలోచన
- వెల్లడించిన ఎసర్ నగర్ ఏసీపీ రాఘవేంద్ర రావు



అమీర్ పేట,మేజర్ న్యూస్:పోలీసులు మహిళలకు ఎల్లప్పుడు అండగా ఉంటారు. ఆడబిడ్డలకు సమస్య వచ్చిందంటే సొంత కుటుంబ సభ్యురాలికి సమస్య వచ్చినంతగా స్పందిస్తారు.ఇప్పుడు మరో వినూత్న కార్యక్రమంతో ఆడబిడ్డల సహాయానికి ముందుకు వస్తున్నారు పోలీసు అన్నలు.మహిళలు ఎదుర్కొనే సమస్యలపై ఫిర్యాదు వస్తే నేరుగా వెళ్లి సమస్యను తెలుసుకోవడమే కాకుండా ఫిర్యాదును స్వీకరిస్తామని ప్రకటిస్తున్నారు. ఇదే విషయమై ఎస?ర్ నగర్ ఏసీపీ రాఘవేంద్ర రావు మాట్లాడుతూ నలుగురిలో పరువు పోతుందనే భయంతో ఆడబిడ్డలు తమపై జరిగే అన్యాయం, అత్యాచారం, అఘాయిత్యాలపై ఫిర్యాదు చేయలేకపోతారని అంటారు.ఒకవేళ ధైర్యం చేసిన ఫిర్యాదులు చేసినా వారిని వెనక్కులాగే వారే ఎక్కువగా ఉంటారన్నారు.దాని వల్ల ఆడబిడ్డల్లో మానసిక ధైర్యం సన్నగిల్లి న్యాయం జరుగుతుందనే నమ్మకం కోల్పోతారన్నారు. ఈ బలహీనతను ఆసరా చేసుకొని నేర ప్రవృత్తి కలిగినవారు మరింత రెచ్చిపోతుం టారని వివరించారు. అందుకే సమస్యను మూలాల నుంచి పరిష్కరించి ఆడబిడ్డల భద్రతకు భరోసాను కల్పించేందుకు పోలీసు శాఖ ఆధ్వర్యంలో వినూత్న కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. మహిళలపై అత్యాచారాలు, అఘాయిత్యాలు వంటి ఘటనలే కాకుండా దొంగతనాలు,గొడవలు, సామూహిక వేధింపుల వంటి ఏ ఘటనపై అయినా పోలీసులు నేరుగా వారికి అందుబాటులోకి వెళ్తారన్నారు. స్వయంగా వెళ్లి వారికి ధైర్యాన్ని కల్పించి ఫిర్యాదులను స్వీకరిస్తార న్నారు.అంతేకాకుండా కేసు తుది నుంచి చివరి వరకు బాసటగా నిలుస్తార న్నారు.ఆడబిడ్డలు నిర్భయంగా పోలీసులను ఆశ్రయించవచ్చని తెలిపారు.

# ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం







హయత్ నగర్, మేజర్ న్యూస్: హయత్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ లో రాజనీతి శాస్త్ర విభాగం, ఎన్ ఎస్ ఎస్, బీసీ ఆధ్వర్యంలో శనివారం జాతీయ ఓటర్ల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కాలేజీ ఇన్చార్జి ప్రిన్సిపల్ శ్రీనివాస రెడ్డి అధ్యక్షుల నిర్వహించిన ఈ సమావేశానికి రంగారెడ్డి జిల్లా కోర్టు సీనియర్ న్యాయవాది గోపి శంకర్ యాదవ్ చీఫ్ గెస్ట్ గా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ఎన్నికల నిర్వహణలో వివిధ రకాల ప్రభావాలలో డబ్బు యొక్క ప్రాధాన్యత రోజుకు పెరిగిపోతున్నదని, విద్యార్థు లు నిజాయితీపరులైనటువంటి వ్యక్తులను ఎన్నికల్లో గెలిపించేందుకు ప్రయత్నం చేయాలని వివరించారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటును నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ ఇందిరా, కాకాడానికి కోఆర్డినేటర్ నరసింహ, రాజనీతి శాస్త్ర విభాగాధిపతి శ్రీపతి నాయుడు, నాగరాజు యాదవ్, యాదగిరి రెడ్డి, ప్రొఫెసర్ నాగేంద్ర, ఎన?స?స్ ప్రోగ్రామ్ ఆఫీసర్ శారదా దేవి, ఎన్సిసి ఏఎన? ధనరాజ్, ఫిజికల్ డైరెక్టర్ అనిత, లైబ్రేరియన్ ఆనంద్ దుర్గాప్రసాద్, గీతా నాయక్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జరిగిన సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ సామల హేమ




సీతాఫలమండి, మేజర్ న్యూస్: బ్రాహ్మణ బస్తీలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జరిగిన సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కార్పొరేటర్ సామల హేమ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రోజురోజుకు పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా ఆన్‌లైన్ మోసాలు, ఫేక్ కాల్స్, లింక్‌ల ద్వారా జరిగే మోసాల విషయంలో ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పోలీస్ శాఖ చేపట్టిన ఈ అవగాహన కార్యక్రమం ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉందని, ఇలాంటి కార్యక్రమాలను నిరంతరం నిర్వహించాల్సిన అవసరం ఉందని హేమ పేర్కొన్నారు. సైబర్ నేరాల నివారణకు పోలీస్ శాఖ చేస్తున్న కృషిని ఆమె అభినందించారు. అడిషనల్ డీసీపీ నర్సయ్య మాట్లాడుతూ, డిజిటల్ లావాదేవీలు పెరిగిన నేపథ్యంలో సైబర్ నేరాలు కూడా పెరుగుతున్నాయని తెలిపారు. బ్యాంక్ అధికారులు, పోలీసులమని చెప్పి వచ్చే కాల్స్‌ను నమ్మవద్దని, ఎవరూ కూడ ఫోన్ ద్వారా ఓటీపీ లేదా పిన్ నంబర్ అడగరని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ నర్సయ్య, ఎసిపి శశాంక్ రెడ్డి, సిఐ అనుదీప్, బ్రాహ్మణ బస్తీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## హరిహరపురం కాలనీలో పార్క్‌ను ప్రారంభించిన కార్పోరేటర్ మెద్దు లచ్చిరెడ్డి




వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని హరిహరపురం కాలనీలో 18.37 లక్షల రూపాయలతో అభివృద్ధి చేసిన పార్క్‌ను శనివారం కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి కాలనీ వాసులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పోరేటర్ మాట్లాడుతూ నిరంతర ం ప్రజల మధ్యలో ఉంటు ప్రజా సంక్షేమం కోసం పని చేస్తు కాలనీల వాసుల అండదండలతో డివిజన్‌లోని అన్ని కాలనీలకు కావాల్సిన మౌళిక సదుపాయాలను కల్పించానని, అయినా కూడా పెరుగుతున్న జనాభాకుఅ అనుగుణంగా ప్రజలకు మరిన్ని వసతులు కల్పించాల్సిన అవసర ం ఉందన్నారు. ప్రజా ప్రతినిధిగా ప్రజలకు కావాల్సిన వసతులు కల్పించడం ప్రజా ప్రతినిధుల బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు శంకరయ్యగౌడ్, గౌరవ అధ్యక్షుడు కెవియన్ రెడ్డి, ఉపాధ్యక్షుడు మురలీకృష్ణ, ప్రధాన కార్యదర్శి జనార్ధన్‌రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ సందీప్‌రెడ్డి, సంయుక్త కార్యదర్శి రాజేశ్వర్, ట్రెజరర్ సరేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నేరేడ్‌మెట్‌లో ఘనంగా బొడ్రాయి పండుగ



**మొదటి పేజీ తరువాయి :**ఎంతో ప్రాముఖ్యత ఉంటుందని, పాత నేరేడ్ మెట్ గ్రామంలో బొడ్రాయి ప్రతిష్టిం చి దశమ వార్షికోత్స వం జరుపుకోవడం ఈ కార్యక్రమానికి తనను ఆహ్వానిం చడం తనకు ఎంతో సంతోషంగా ఉంద న్నారు. గ్రామదేవతల ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని ఆకాంక్షించారు. పండుగలు కలిసి జరుపుకుంటేనే వాటికి సార్ధకత ఏర్పడుతుందని ఈ ఉత్సవాన్ని భక్తి శ్రద్ధలతో ఇంత ఘనంగా నిర్వహించిన నిర్వాహకులను ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా బొడ్రాయి పండుగ నిర్వహణకు ఆర్థిక సహాయం అందజేసిన ఎమ్మెల్యే రాజ శేఖర్ రెడ్డికి, బొడ్రాయి కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బాలలింగం,బొడ్రాయి కమిటీ సభ్యులు కావలి రమేష్ యాదవ్, ఈశ్వర్ గౌడ్, బళ్లారి అశోక్ ముదిరాజ్, తుపాకుల జనార్ధన్, చాగంటి రాజు గౌడ్, నవీన్ , శ్రీనివాస్ యాదవ్, ఈశ్వర్, ప్రవీణ్, నందు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత బద్దం పరుశురాం రెడ్డి, జెఏసి వెంకన్న, గంగాధరి కృష్ణ, హేమంత్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణ గోపాల్ సేవా సమితి సేవా కార్యక్రమాలు హర్షణీయం



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃసమాజ హితం కోరుతు సామాజిక సేవా కార్యక్రమాలలో భాగంగా ప్రతి నిత్యం అన్నదానాలు, అల్పాహారాలు అందజేస్తు పేదలు, అనాధల సేవలో తరిస్తున్న కృష్ణ గోపాల్ సేవా సమితి కార్యక్రమాలు ఎంతో హర్షణీయమని గడ్డి అన్నారం మార్కెట్ కమిటి డైరెక్టర్ పన్యాల జైపాల్‌రెడ్డి అన్నారు. సేవా కార్యక్రమాలలో భాగంగా కృష్ణ గోపాల్ సేవా సమితి వారు శనివారం కర్మన్‌ఘాట్ హనుమాన్‌దేవాలయంలో తమ సేవా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన స్వామి ప్రత్యేక పూజా కార్యక్రమంలో మార్కెట్ కమిటి డైరెక్టర్ పన్యాల జైపాల్‌రెడ్డితో కలిసి కృష్ణ గోపాల్ సేవా సమితి అధ్యక్షులు కపిల్‌కుమార్ అగర్వాల్, వారి బృందం పాల్గొన్నారు.

**IN THE COURT OF III ADDITIONAL JUNIOR CIVIL JUDGE-CUM-XXV ADDL JUDICIAL MAGISTRATE OF FIST CLASS RANGAREDDY DISTRICT AT: RAJENDRANAGAR**
**O.S. No. 596 of 2025**
**BETWEEN:**
Smt. Kummari Lalitha, & Others
**...Plaintiffs**
**AND**
1. The Tahsildar Rajendranagar, Mandal, Ranga Reddy District, Telangana.
**2.All Concerned.**
**...Defendants**
WHEREAS the above-named Petitioner/ Plaintiff has made as application to this Court Under Order VII Rule 1 & 2.
You are i.e., D2 hereby wanted to appear in this court in person or by a pleader duly instructed on the 11Th day of February 2026 at 10:30 O' Clock in the forenoon to show cause of against the application, failing which the said application will be heard and determined expertly.
**(BY ORDER OF THE HON'BLE COURT)**
M/s **Ravinder Reddy K. Ramesh Goud,**
Advocate
H.No.5-7, Shanthinagar Colony, Hydershakote Village Gandipet Mandal, Ranga Reddy District- 500091.

# ఎంపిపియస్ పాఠశాలలో స్వచ్ఛమైన తాగునీటి సౌకర్యం

### ప్రారంభించిన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని సురభి కాలనీలో ఉన్న ఎంపిపియస్ ప్రభుత్వ పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన వాటర్ ప్యూరిఫైయర్?ను కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు.స్థానిక నిరుపేద కుటుంబాలకు చెందిన విద్యార్థులు చదువుకు దూరం కాకుండా, వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలనే ఉద్దేశంతో మాజీ స్టేట్ సోషల్ వెల్ఫేర్ బోర్డు చైర్పర్సన్ రాగం సుజాత నాగేందర్ యాదవ్ తన సొంత ఖర్చులతో నిర్మించిన ఈ పాఠశాలలో, విద్యార్థులకు స్వచ్ఛమైన త్రాగు నీరు అందించాలనే లక్ష్యంతో దాతలు కమ్యూనిటీ ప్యూర్ వాటర్ స్వచ్ఛంద సంస్థ సహకారంతో ఈ వాటర్ ప్యూరిఫైయర్?ను ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో వాటర్ ప్యూరిఫైయర్ ఏర్పాటుకు కృషి చేసిన కమ్యూనిటీ ప్యూర్ వాటర్ సంస్థను అభినందించారు. విద్యార్థులకు శుద్ధమైన, సురక్షితమైన మంచినీటిని నిరంతరం అందించాల్సిన అవసరం ఉందని తెలిపారు.అనంతరం విద్యార్థులకు ఉచితంగా వాటర్ బాటిళ్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో డివిజన్ గౌరవ అధ్యక్షులు వీరేశం గౌడ్, కమ్యూనిటీ ప్యూర్ వాటర్ మేనేజర్ రమేష్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ శ్రీకళ, హెచ?ం పాండురంగ రెడ్డి, మాజీ ఎస?ంసీ చైర్మన్ బస్వారాజ్, ఉపాధ్యాయులు అష్రఫ్, మౌనిక, మల్లికాంబ, మహేశ్వరి, వనిత, విజయ, మాధవి, పూజిత, చాముండేశ్వరి, సురభి కాలనీ ప్రెసిడెంట్ వెంకట్ రెడ్డి, కోదండరాం, శేఖర్, స్థానిక మహిళలు భాగ్యలక్ష్మి, సౌజన్య, కుమారి, కళ్యాణి, గౌసియా, ఫాతిమా, లక్ష్మి, సబియా, దీప, కుటుంబరావు, మహేందర్, సూర్య తదితరులు పాల్గొన్నారు.

# కంటోన్మెంట్‌ను జిహెచ్‌ఎంసీలో విలీనం చేయాలి : కూన శ్రీశైలం గౌడ్

### ఎమ్మెల్యే శ్రీగణేష్ దీక్షకు కూన శ్రీశైలం గౌడ్ సంఘీభావం



కొంపల్లి మేజర్ న్యూస్ : కంటోన్మెంట్ బోర్డును గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జిహెచ్‌ఎంసీ)లో విలీనం చేయాలన్న డిమాండ్‌తో గత ఐదు రోజులుగా దీక్ష చేపడుతున్న కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్‌కు కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ నాయకుడు కూన శ్రీశైలం గౌడ్ శనివారం మద్దతు తెలిపారు.

ఈ సందర్భంగా దీక్షా శిబిరాన్ని సందర్శించిన కూన శ్రీశైలం గౌడ్, ఎమ్మెల్యే శ్రీగణేష్ చేపట్టిన దీక్షకు సంఘీభావం ప్రకటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కంటోన్మెంట్‌ను జిహెచ్‌ఎంసీలో విలీనం చేయాలన్న డిమాండ్ పూర్తిగా న్యాయసమ్మతమైనదని పేర్కొన్నారు. కంటోన్మెంట్ పరిధిలో నివసిస్తున్న ప్రజలు ఇంటి అనుమతులు, తాగునీరు, రహదారులు, డ్రైనేజీ వంటి కనీస మౌలిక వసతులు పొందడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యల పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి కంటోన్మెంట్ నియోజకవర్గాన్ని జిహెచ్‌ఎంసీలో విలీనం చేయాలని డిమాండ్ చేశారు.

ఒకప్పుడు నగర శివారుల్లో ఉన్న కంటోన్మెంట్ ప్రాంతం, ప్రస్తుతం నగర విస్తరణతో పూర్తిగా జిహెచ్‌ఎంసీ పరిధిలోకి వచ్చిందని ఆయన తెలిపారు. కంటోన్మెంట్‌ను జిహెచ్‌ఎంసీలో విలీనం చేసే వరకు సాగించే పోరాటంలో తన సంపూర్ణ మద్దతుతో పాటు కాంగ్రెస్ పార్టీ పూర్తి అండగా ఉంటుందని కూన శ్రీశైలం గౌడ్ స్పష్టం చేశారు.

## నూతన సి సి రోడ్డు నిర్మాణం పనుల పరిశీలన.!!



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :.గాంధీనగర్ డివిజన్ పరిధిలోని పాత మయూరి థియేటర్ లేన్ లో భాగ్యనగర్ కాంప్లెక్స్ అపార్ట్మెంట్ నుండి మెయిన్ రోడ్డు వరకు సుమారు రూ: 22లక్షల జీ హెచ్ ఎమ్ సీనిధులతో కొనసాగుతున్న నూతన సి సి రోడ్డు నిర్మాణం పనులను శనివారం గాంధీనగర్ డివిజన్ కార్పొరేటర్పావని వినయ్ కుమార్ జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ ఏ ఈ అబ్దుల్ సలామ్, వర్క్ ఇన్స్పెక్టర్ మహేష్, బిజెపి సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ వినయ్ కుమార్ స్థానిక అపార్ట్మెంట్ వాసులతో కలిసి పర్యవేక్షించారు.నూతన సి సి రోడ్డు నిర్మాణం నాణ్యత పరిమాణాలను పాటిస్తూ, వేగవంతంగా పనులు పూర్తి చేసి,మరో పది రోజుల్లో నూతన రోడ్డు ప్రజల అందుబాటులోకి తేవాలని అధికారులను ఆదేశించారు.అనంతరం స్థానికంగా వున్న సమస్యలను రోడ్డు నిర్మాణం పనులతో పాటు పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటున్నమని స్థానిక అపార్ట్మెంట్స్ వాసులకు కార్పొరేటర్ గారు వివరించారు. కార్యక్రమంలో సుదర్శన్ ఎలైట్, భాగ్యనగర్ కాంప్లెక్స్ అపార్ట్మెంట్ అపార్ట్మెంట్స్ అసోసియేషన్ వాసులు ఇ.శ్రవణ్ కుమార్,శేషు,అశోక్ బాజ్పు,జ్యోతి రెడ్డి,అంజన తదితరులు పాల్గొన్నారు.

## సైబరాబాద్ సీపీ రమేష్ రెడ్డిని సత్కరించిన మహేష్ గౌడ్



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కూకట్‌పల్లి కేంద్రంగా నిర్వహించిన రోడ్డు భద్రత వారోత్సవాలు ప్రజల నుంచి విశేష స్పందన పొందుతూ ఘనంగా కొనసాగాయి. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా హాజరైన సైబరాబాద్ పోలీస్ కమిషనర్ రమేష్ రెడ్డి ని తెలంగాణ బీసీ సంఘర్షణ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంబాల మహేష్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిశారు.

ఈ సందర్భంగా కమిషనర్‌ను శాలువాతో సత్కరించిన మహేష్ గౌడ్, రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు సైబరాబాద్ పోలీస్ శాఖ చేపడుతున్న కార్యక్రమాలను ప్రశంసిస్తూ అభినందనలు తెలిపారు. ప్రజల ప్రాణ భద్రతే పరమావధిగా రాష్ట్ర ప్రభుత్వం, పోలీస్ శాఖ అమలు చేస్తున్న చర్యలు సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయని ఆయన పేర్కొన్నారు.

ప్రత్యేకంగా యువతలో ట్రాఫిక్ నియమాలపై అవగాహన పెంచడం, బాధ్యతాయుత డ్రైవింగ్ అలవాట్లను ప్రోత్సహించడం వంటి అంశాల్లో సైబరాబాద్ పోలీస్ శాఖ తీసుకుంటున్న చొరవ ప్రశంసనీయమని పలువురు అభిప్రాయపడ్డారు. రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా ఇలాంటి అవగాహన కార్యక్రమాలు మరింత విస్తృతంగా నిర్వహించాల్సిన అవసరం ఉందని వారు సూచించారు.

## కుత్బుల్లాపూర్ లబ్ధిదారులకు ఎల్‌ఓసి పత్రాలు పంపిణీ





జీడిమెట్ల మేజర్ న్యూస్ : అనారోగ్యంతో బాధపడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి కోసం దరఖాస్తు చేసుకున్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన ఇద్దరు లబ్ధిదారులకు మంజూరైన ఎల్‌ఓసి పత్రాలను శనివారం ప్రజాప్రతినిధులు, నాయకులు చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమం చింతల్‌లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జరిగింది.

ఎల్‌ఓసి పత్రాల పంపిణీలో భాగంగా నిజాంపేట్ ప్రాంతానికి చెందిన సిహెచ్. శ్రీనివాస్ కు రూ.2 లక్షలు, రంగారెడ్డి నగర్ డివిజన్‌కు చెందిన కడియాల ఆనంద్ కుమార్ కు రూ.2 లక్షల సహాయం మంజూరైంది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతున్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ ఒక పెద్ద భరోసాగా నిలుస్తోందని తెలిపారు. ఆపదలో ఉన్నవారికి తక్షణ సాయం అందిస్తూ ముఖ్యమంత్రి సహాయనిధి నిజంగా ఆపద్బాంధవులా పనిచేస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ విజయశేఖర్ గౌడ్, నిజాంపేట్ మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, నిజాంపేట్ సర్కిల్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, నాయకులు సుధాకర్, కార్తీక్ గౌడ్, ఎర్వ సాయికిరణ్ (బంటి), తేజ యాదవ్, సత్యనారాయణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

### టోర్నమెంట్‌లో విశ్వవిద్యాలయానికి కీర్తి తీసుకురావాలి : వీసీ నిత్యానంద రావు

నిజాంపేట్ మేజర్ న్యూస్ : ఈ టోర్నమెంట్‌లో అత్యుత్తమ ప్రదర్శన కనబర్చి, విశ్వవిద్యాలయానికి కీర్తి తీసుకురావాలని విశ్వవిద్యాలయ ఉపకులపతి (వీసీ) నిత్యానంద రావు కోరారు. 202526 విద్యాసంవత్సరానికి సంబంధించి జనవరి 27 నుంచి ఫిబ్రవరి 5, 2026 వరకు మైసూర్‌లో నిర్వహించనున్న సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ క్రికెట్ టోర్నమెంట్ ఫర్ మెన్ పోటీల్లో పాల్గొనేందుకు సురవరం ప్రతాప్ రెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం క్రికెట్ జట్టును ఎంపిక చేసినట్లు విశ్వవిద్యాలయ అధికారులు తెలిపారు. ఈ టోర్నమెంట్‌కు సంబంధించి నిర్వహించిన సెలక్షన్ ట్రయల్స్‌లో ప్రతిభ కనబర్చిన క్రీడాకారులను జట్టుగా ఎంపిక చేసినట్లు వారు వెల్లడించారు. ఎంపికైన క్రీడాకారులు క్రమశిక్షణతో శిక్షణ పొందుతూ దక్షిణ భారత స్థాయిలో విశ్వవిద్యాలయ ప్రతిష్టను మరింత పెంచుతారని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ ఉపకులపతి (వీసీ) నిత్యానంద రావు, రిజిస్ట్రార్ హనుమంతరావు జట్టు సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, టోర్నమెంట్‌లో ఉత్తమ ప్రతిభ కనబర్చాలని ఆకాంక్షించారు. డి. వాసరం కెప్టెన్, పి. ప్రవీణ్ వైస్ కెప్టెన్, హెచ్. మనోజ్ వికెట్ కీపర్, సి. వినోద్, ఎస్. సిద్ధార్థ, ఎం. అరుణ్ వికెట్ కీపర్, సి. జీవన్ వికెట్ కీపర్, విజయ్ కుమార్, శ్రీనివాస్, ఆర్. శ్రీకాంత్, భరత్, మహేష్, రాజు, ఉదయ్ కుమార్, జె. వినోద్ లు ఎంపికయ్యారు.

## ఘనంగా శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు



కొంపల్లి మేజర్ న్యూస్ : 126 జగద్గిరిగుట్ట డివిజన్ జగద్గిరిగుట్ట కొండపై శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవాలయంలో నిర్వహించిన 55వ బ్రహ్మోత్సవాలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ బ్రహ్మోత్సవాలలో బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై శ్రీలక్ష్మి వెంకటేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిమాన్విత శ్రీలక్ష్మీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ దర్శన భాగ్యంతో ప్రతి ఇంటికి ఆనందం, ఐశ్వర్యం చేకూరాలని అన్నారు. బ్రహ్మోత్సవాలలో స్వామి వారి దర్శనానికి వచ్చే భక్తులకు ఎటువంటి సౌకర్యం కలగకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు జగన్, మంత్రి సత్యనారాయణ, సురేష్ రెడ్డి, శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ నరేందర్ రెడ్డి, మాజీ చైర్మన్ వేణు యాదవ్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, దేవాలయ కమిటీ డైరెక్టర్లు వేణు గౌడ్, రవీందర్, సంజీవ్ రెడ్డి, బుచ్చిరెడ్డి, రాజు, మహిళా నాయకురాలు ఇందిరాగౌడ్, సీనియర్ నాయకులు విఠల్, దాసు, బాబు గౌడ్, బండ మహేందర్, బ్రహ్మానంద చారి, మల్లేష్ గౌడ్, మెట్ల శ్రీను, ప్రభాకర్, వెంకటేష్, జైహింద్, రాజు, పాపులు గౌడ్, అంజయ్య, శ్రీను, నాగరాజు, జయకృష్ణ, మనోజ్, బిఎస్ఆర్ నాని, సాజిద్, గిరి, హనుమంత్, రాము, చంద్రశేఖర్, త్రివేణి తదితరులు పాల్గొన్నారు.

# ఫోటో ఎగ్జిబిషన్!!




ముషీరాబాద్ మేజర్ న్యూస్ : మహిళా పోరాటాలను ఆవిష్కరించిన ఐద్వా ఫోటో ఎగ్జిబిషన్ చాకలి ఐలమ్మ, మల్లు స్వరాజ్యం నుంచి నేటి వరకు... వెట్టి, స్త్రీ విముక్తి, భూపోరాటాల చిత్రమాలిక ఎస్వీకలో ప్రారభించిన ఐద్వా ప్రధాన కార్యదర్శి మరియం ధావలే.తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో కొంగు నడుంకు కట్టి, కొడవళ్లు చేతబట్టి.. వెట్టి, స్త్రీ విముక్తి. భూపోరాటాల నుంచి నేడు స్త్రీలు ఎదుర్కొంటున్న సమస్యలను అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా ఫోటో ఎగ్జిబిషన్ ఆవిష్కరించింది. జనవరి 25 నుంచి 28 వరకు నాలుగు రోజుల పాటు హైదరాబాద్లోని బస్ భవన్ గ్రౌండ్లో జరుగనున్న ఐద్వా 14వ జాతీయ మహాసభలను పురస్కరించుకుని శనివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటు చేసిన చిత్ర ప్రదర్శనను ఆ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి మరియం ధావలే ప్రారంభించారు. ఆర్ట్ ఎగ్జిబిషన్ హాల్ను. ఐద్వా కోశాధికారి ఎస్. పుణ్యవతి, సాయుధ పోరాటాల చిత్రమాలిక హాల్ను సుధా సింధూరస్ ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలపై కొనసాగుతున్న వివక్ష, దాడులు, చట్టబద్ధంగా వారికి రాజ్యాంగం కల్పించిన హక్కుల సాధన, సుప్రీంకోర్టు నిర్దేశించిన సమాన పనికి సమాన వేతనం, వితంతు పెన్షన్లు. చట్ట సభల్లో మహిళలకు రిజర్వేషన్లు తదితర అంశాలపై మహాసభలో చర్చించి తీర్మాణాలు చేయనున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం 33 శాతం మహిళా రిజర్వేషన్ చట్టం అమలులో ఘోరంగా విఫలమైందనీ, వెంటనే చట్ట సభల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్లు కల్పించాలని కేంద్రం కల్పించాలన్నారు. బీజేపీ అధికారం చేపట్టినప్పటి నుంచి రాష్ట్రంలో, దేశంలో స్త్రీలపై సాంస్కృతిక దాడి ఎక్కువైందని ఆందోళన వ్యక్తం చేశారు. మహిళల వస్త్ర దారణ కేంద్రంగా జరుగుతున్న దుష్ప్రచారాన్ని తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జాతీయ అధ్యక్షురాలు శ్రీమతి టీచర్, రాష్ట్ర అధ్యక్షురాలు ఆర్. అరుణ జ్యోతి, ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి, సహాయ కార్యదర్శులు కె. ఎన్. ఆశాలత, బుగ్గవీటి సరళ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ జెండా రంగు మార్పుపై రగడ

## పరస్పర ఫిర్యాధులు... విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటామని పోలీసుల వెల్లడి



ఎర్రగడ్డ..మేజర్‌న్యూస్.. డివిజన్ పరిధిలోని సున్నం బట్టి జనప్రియ గ్రౌండ్ ప్రక్కన గల బీఆర్ఎస్ జెండా దిమ్మకు మూడు రంగులు వేయడంతో కొంత సమయం రగడ జరిగింది. అందిన సమాచారం మేరకు బీ. శంకర్‌లాల్ నగర్ బస్తీకి చెందిన రూపేష్ అను కాంగ్రెస్ నేత గ్రౌండ్ ప్రక్కన గల బీఆర్ఎస్ పార్టీ రంగుతో ఉన్న జెండాకు శుక్రవారం రాత్రి మూడు రంగులు వేసి రిపబ్లిక్ డే వేడుకలకు ఏర్పాట్లు చేస్తున్న క్రమంలో బీఆర్ఎస్ పార్టీ రంగుతో ఉన్న జెండాకు కలర్ ఎలా మారుస్తావని ఆ పార్టీ స్థానిక నేతలు రూపేష్‌ను అడ్డుకోవడానికి ప్రయత్నించారు. ఈ విషయంపై రూపేష్ శనివారం ఉదయం బోరబండ పీఎస్‌లో ఫిర్యాదు చేశాడు. విచారణ నిమిత్తం పలువురు గులాబీ నేతలను పీఎస్‌కు తరలించిన విషయం తెలుసుకున్న మాగంటి గోపీనాథ్ సతీమణి, కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి సునితా గోపీనాథ్ ఆ పార్టీ నేతలతో కలిసి పీఎస్‌కు చేరుకొని మాగంటి గోపీనాథ్ సహాకారంతో పార్టీ దిమ్మను నిర్మించి ఇన్ని సంవత్సరాలుగా జెండా వందనం చేస్తున్న విషయం తెలిసిన వారు ఇప్పుడు ఇలా చేయడం భావ్యం కాదు. గొడవలకు కారణం అవుతున్న ఈ సంఘటనపై పోలీసులు వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. డివిజన్ అధ్యక్ష్యులు సంజీవ మాట్లాడుతూ చిన్నదిగా ఉన్న జెండా దిమ్మ స్థానంలో ఆనాటి జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే దవంగత నేత మాగంటి గోపీనాథ్ సహాకారంతో బీఆర్ఎస్ పార్టీ నేతలు 10 సంవత్సరాల క్రితం దిమ్మను నిర్మాంచి ప్రతీ ఆగాస్ట్ 15, జనవరి 26న అక్కడ జెండా వందనం చేయడం జరుగుతుందని తెలిపారు. ఇంకో ప్రక్క రూపేష్ వాదన ప్రకారం తన సొంత ఖర్చుతో నిర్మించిన జెండాకు తనకు ఇష్టమొచ్చిన రంగు వేసుకుంటుంటే బీఆర్ఎస్ పార్టీ నేతలు అడ్డుతగలడం ఏమిటిని ప్రశ్నించారు. ఈ విషయంపై బీఆర్ఎస్ నేతలు మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీలో రూపేష్ ఉన్న సమయంలో అందరం కలిసి పోగు చేసిన డబ్బుతో జెండా దిమ్మ నిర్మించడం జరిగింది. తన ఒక్కడి సొత్తు అనడంపై అతని విలువ ఏంటో అర్ధమవుతుంది. రూపేష్‌కు దమ్ము ఉంటే సొంతంగా దిమ్మెను నిర్మించి జెండా వందనంకు ఏర్పాట్లు చేయాలని సవాల్ విసిరారు. ఇరువర్గాలు ఫిర్యాదు చేయడంతో పూర్తి విచారణ అనంతరం తగు చర్యలు తీసుకుంటామని బోరబండ పోలీసులు తెలిపారు.

# భారతీయ సంప్రదాయ కళలను భావితరాలకు అందించాలి

## పరిగి శాసనసభ్యులు టి. రామ్ మోహన్ రెడ్డి





రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 24 : భారతీయ సంప్రదాయ కళలను భావితరాలకు అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని పరిగి శాసనసభ్యులు టి. రామ్ మోహన్ రెడ్డి అన్నారు. కళాభూమి, ముద్రాకథాక్షాలా సంయుక్త ఆధ్వర్యంలో తెలంగాణ భాష సాంస్కృతిక శాఖ సౌజన్యంతో ఆమద్ -- ఆరంభం 2026" పేరిట భారతీయ శాస్త్రీయ నృత్య ప్రదర్శనలు రవీంద్రభారతిలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పరిగి శాసనసభ్యులు టి. రామ్ మోహన్ రెడ్డి పాల్గొని తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సంచాలకుడు, ఐఏఎస్ డాక్టర్ నరసింహ రెడ్డి, తెలంగాణ ప్రభుత్వ పరిశ్రమలు, వాణిజ్య, సమాచార సాంకేతిక శాఖల ప్రధాన కార్యదర్శి, ఐఏఎస్ జయేష్ రంజన్ తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చిన్నతనం నుంచి పిల్లలకు శాస్త్రీయ నృత్యాలపై ఆసక్తిని పెంపొందించే విధంగా తల్లిదండ్రులు చర్యలు తీసుకోవాలన్నారు. కళాకారులు ఇంత అద్భుతంగా ప్రదర్శనలు ప్రదర్శించారని కీర్తించారు. కార్యక్రమంలో కథక్ గురువు, నటుడు సంజయ్ కుమార్ జోషి పాల్గొన్నారు. ఈ సందర్భంగా శరణ్?జీత్ కౌర్ రూపకల్పన చేసిన కళా ప్రదర్శనలో జాహ్నవి, దివ్య, శ్రీవల్లి, శరణ్?జీత్ కౌర్ నిర్వహణలో 46 మంది నృత్య కళాకారులు ప్రదర్శించిన ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

## పోలీసుల ఆధ్వర్యంలో సీతాఫలమండి, చిలకలగూడాలోని శ్రీచైతన్య స్కూల్‌లో సైబర్ క్రైమ్‌పై అవగాహన కార్యక్రమం

సీతాఫలమండి, మేజర్ న్యూస్: చిలకలగూడా పోలీస్ స్టేషన్ పరిధిలోని సీతాఫలమండి శ్రీ చైతన్య స్కూల్‌లో సైబర్ క్రైమ్ అవగాహన పై పోలీసులు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని పోలీసులు అవగాహన కల్పించారు. ఎవరితోనూ ఓటీపీలు, బ్యాంక్ వివరాలు, ఏటీఎం పిన్ నంబర్లు, యుపిఐ పాస్‌వర్డ్‌లు పంచుకోవద్దని పోలీసులు గానీ, బ్యాంకులుగానీ ఈ తరహా వివరాలు ఎప్పటికీ అడగరని తెలియజేశాము. తెలియని లింకులు, నకిలీ ఉద్యోగ ఆఫర్లు, లోన్ యాప్ లింకులపై క్లిక్ చేయవద్దని హెచ్చరించారు. సోషల్ మీడియాలో వచ్చే అనుమానాస్పద అభ్యర్థనలు, నకిలీ వీడియో కాల్స్ పట్ల జాగ్రత్తగా ఉండాలని, అలాగే ప్రతి ఒక్క స్టూడెంట్ "సైబర్ సింబ"గా మారి వారి తల్లిదండ్రులకు కూడా సైబర్ మోసాలపై అవగాహన కల్పించాలని విద్యార్థులకు తెలియజేసారు. ఎలాంటి సైబర్ నేర ఘటనలు ఎదురైనా, వెంటనే 1930నంబర్‌కు కాల్ చేసి సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కె. శశాంక్ రెడ్డి, ఏసీపీ చిలకలగూడా, అనుదీప్, ఎస్‌హెచ్‌ఓ చిలకలగూడ పోలీస్ స్టేషన్, సెక్టర్ ఎస్ఐ శ్రీ చంద్రయ్య గారు మరియు సిబ్బంది పాల్గొన్నారు.



# నాలా విస్తరణ పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి : ఎమ్మెల్యే గాంధీ



చందానగర్,మేజర్ న్యూస్ : చందానగర్ డివిజన్ పరిధిలోని దీప్తి శ్రీ నగర్?లో అసంపూర్తిగా మిగిలిపోయిన నాలా విస్తరణ పనులను ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ ఎస్ ఎన్ డి పి ఇంజనీరింగ్ అధికారులు, సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ ఎస్ ఎన్ డి పి ఫేజ్--2లో శేరిలింగంపల్లి నియోజకవర్గంలో రూ. 79.58 కోట్ల వ్యయంతో చేపట్టిన నాలాల విస్తరణ ద్వారా వరద ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. దీప్తి శ్రీ నగర్?లో మిగిలిన పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. వర్ష కాలాన్ని దృష్టిలో పెట్టుకుని పనులు త్వరితగతిన పూర్తి చేయాలని, నాణ్యత ప్రమాణాలకు కట్టుబడి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పనులు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు డీఈ ధీరజ్, రఘునాథ్ రెడ్డి, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, గౌతమ్ గౌడ్, ప్రవీణ్ రెడ్డి, సుదేశ్, సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద అంతక్రియలకు ఆర్థిక సహాయం అందజేత



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: గౌతంనగర్ డివిజన్ మీర్జాలగూడకు చెందిన యాదమ్మ (70) శుక్రవారం అనారోగ్యంతో మరణిం చింది. ఆమెకు అయిన వారు లేక పోవడంతో అంతక్రియలు నిర్వహించడానికి ఎవరూ ముందుకు రాలేదు. మీర్జాలగూడకు చెందిన భిక్షపతి ద్వారా సమాచారం అందుకున్న మానవసేవే మాధవసేవ వాట్సాప్ గ్రూప్ అడ్మిన్ కుమ్మరి రాజు మానవత్వంతో స్పందించారు. తన గ్రూప్ లోని సభ్యులు మొత్తం 19 మంది ఆర్థిక సహాకారం అందిం చడంతో సేకరించిన రూ. 10,305 నగదును గ్రూప్ అడ్మిన్ కుమ్మరి రాజు, యాదమ్మ అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం కాలనీ వాసి భిక్షపతికి అందజేశారు. మానవత్వంతో స్పందించి ఆర్థిక సహాయం అందించిన మానవసేవే మాధవసేవ వాట్సాప్ గ్రూప్ సభ్యులకు భిక్షపతి, కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా ముగిసిన

### దక్షిణ భారత కన్యాకుబ్జ సభ,,,,సామూహిక ఉపనయన కార్యక్రమం




చార్మినార్, మేజర్ న్యూస్: దక్షిణ భారత కన్యాకుబ్జ సభ సామూహిక యజ్ఞయోపవిత్ వేడుక ఒక గొప్ప కార్యక్రమంలో ముగిసింది. బసంత్ పంచమి నాడు ఉప్పుగూడలోని సొసైటీ యొక్క కన్యాకుబ్జ భవన్లో ఘనంగా జరిగింది. అర్హత కలిగిన పండిత పూజారి శ్రీ పండిట్ బిర్ కిషోర్ తివారీ, పండిట్ శ్రీ కిరణ్ కుమార్ జోషి అతుల్ శుక్లా, మానస్ తివారీ బాలురు శ్రీ ధనుష్ ప్రసాద్ తివారీ, ప్రణయ్ శుక్లా, శిఖర్ తివారీ, పి. సంస్కర్, కబీర్ శర్మ, భూపేష్ శర్మ లోక్ జే శర్మ రుద్రాంశ్ శర్మ లోక్జేష్ ఉల్ శర్మ లోక్జేష్ల్ శర్మ తివారీ, కుష్ణా మిశ్రా, పృథ్వీక్ తివారీ, ఆదిత్య తివారీ, ఆశిష్ అభిషేక్, శ్రీకాంత్ కులకర్ణి, బి. చేతన్ సింధ్, హేమంత్ సింధ్, పాండే శివాష్, అభినవ్ తివారీ, ప్రధాన్ కుమార్ శు క్లా, వినయ్ కుమార్ శుక్లా, సాయి దత్ కుష్ణా, అద్యితి కుష్ఠ మిశ్రా, అష్ఫాక్, ఆదిత్య తివారీ హవన, వేద మంత్రోచ్ఛారణల మధ్య దూబే బ్రహ్మచర్యంలోకి వెళ్లి వారిని జానేయు ధరించేలా చేశారు. బాలుర తల్లులు, సోదరీమణులు ఆచారాల ప్రకారం అన్నదానం చేశారు. ఉదయం 10 గంటలకు ఉపనయన కార్యక్రమం ప్రారంభమైంది. కార్యక్రమంలో సంఘం, ఇతర సంఘాలకు చెందిన 500 మంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా సభా వేదికగా సంఘ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడంలో డాక్టర్ రామ్ కుమార్ తివారీ అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు రాకేష్ తివారీ, ప్రధాన కార్యదర్శి విజయ్ పాల్ పాండే, కోశాధికారి గోపాల్ ప్రసాద్ శుక్లా, సంస్థాగత మంత్రి బాల ప్రసాద్ తివారీ, మహిళా శాఖ మంత్రి శోభా దూబే, యువజన శాఖ మంత్రి జై శంకర్ ప్రసాద్ తివారీ, ప్రచార మంత్రి రాజేంద్ర ప్రసాద్ తివారీ, ప్రజా సంబంధాల మంత్రి వినోద్ ప్రసాద్ తివారీ, ఆర్గనైజింగ్ మంత్రి సూర్యప్రకాష్ శుక్లా, ఏర్పాట్ల మంత్రి దుర్గా ప్రసాద్ మిశ్రా, ప్రత్యేక ఆహ్వానితులు ప్రేమ్ సుందర్ శుక్లా, ప్రత్యేక కార్యదర్శి రాహుల్ మిశ్రా శ్రీదత్ శుక్లా, లక్ష్మీనారాయణ అవస్థ పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో మోహన్ సింగ్, నిర్దోష్ కమ్యూనిటీ కార్యకర్తలు గణనీయమైన కృషి చేశారు.

## నృత్య రంగంలో ఎంఏ పరీక్షలు ప్రారంభం




రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 24 : చండీగఢ్?లోని ప్రాచీన కళా కేంద్రం అనుబంధ సంస్థ సంచలన స్కూల్ ఆఫ్ డ్యాన్స్ ఆధ్వర్యంలో ఎంఏ మొదటి బ్యాచ్ పరీక్షలను నిర్వహించారు. ఈ పరీక్షలను ప్రముఖ కళాకారులు పరీక్షా మండలి సభ్యులుగా దేవరకొండ వెంకట నాగసా యి, మాడభూషిణి రమణి సిద్ధి, డాక్టర్ జ్యోతి శేఖర్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పరీక్షా ప్రక్రియ ద్వారా నృత్య రంగంలో ఉన్నత విద్యను అభ్యసిస్తున్న విద్యార్థుల నైపు ణ్యాలను నిపుణుల సమక్షంలో పరీక్షించడం జరిగిందని తెలిపారు. ప్రాచీన కళా కేంద్రం లాంటి ప్రతిష్టాత్మక సంస్థ గుర్తింపు పొందడం అభినందనీయమన్నారు.

## నాంపల్లి స్టేషన్ రోడ్డులో చోటుచేసుకున్న అగ్ని ప్రమాద స్థలాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి

### సంఘటన స్థలానికి చేరుకున్న గ్రేటర్ మేయర్-నగర పోలీస్ కమీషనర్ వి.సి. సజ్జనార్








సిటీబ్యూరో,మేజర్న్యూస్ః నాంపల్లి స్టేషన్ రోడ్డులోగల ఫర్నిచర్ మాల్‌లో శనివారం చోటుచేసుకున్న ఘోర అగ్ని ప్రమాదం చోటుచేసుకోవడంలో జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర విచారాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన ప్రత్యేకంగా హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరిని,నగర పోలీస్ కమీషనర్ వి.సి. సజ్జనర్‌లతో ప్రత్యేకంగా ఫోన్‌లో మాట్లాడి ఘటనకు సంబంధించిన పూర్తి కారణాలను అడిగితెలుసుకున్నారు. పోలీస్,ఫైర్ అధికారులు సమన్వయం చేసుకుంటూ మంటలను అదుపులోకికి తీసుకురావడానికి ఫైర్ ఇంజన్లతోపాటు అన్ని రకాల చర్యలు తీసుకోవాలని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులను అదేశించారు. అగ్ని ప్రమాద సంఘటన స్థలానికి గ్రేటర్ మేయర్ గద్వాల విజయలక్ష్మి, ఏమ్మెల్సీ బల్మూరి వెంకట్,ప్రిన్సిపల్ సెక్రెటరి అరవింద్‌కుమార్, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి,జి.హెచ్.ఎం.సి. అధికారులు,హైడ్రా అధికారులు, పోలీసు ఉన్నతాధికారులు,సంఘటన స్థలానికి చేరుకుని,అక్కడే దగ్గరగా ఉండి, నిరంతరంర అగ్ని ప్రమాదా నివారణ చర్యలను పర్యవేక్షిస్తూ అధికారులకు తగిన సూచన లు అందజేస్తున్నారు. అగ్ని ప్రమాదం చోటుచేసుకున్న నేపథ్యంలో ముందు జాగ్రత్త చర్యగా విద్యుత్ శాఖ అధికారులు ఈ ప్రాంతంలో విద్యుత్ సరఫరాను నిలిపివేశారు. కుడి వైపున ఉన్నటువంటి భవంతుల్లోనున్న ప్రజలను వెంటనే సురక్షితంగా రక్షించాలని ఎన్.డి.ఆర్.ఎస్.,హైడ్రా బృందాలను జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి ఆదేశించారు. ఈ సంఘటన స్థలంవద్ద స్థానిక విద్యుత్ అధికార,సిబ్బంది,అగ్ని మాపక దళాల అధికార, సిబ్బంది ,రెవెన్యూ అధికార,సిబ్బ ంది,పోలీసు అధికార,సిబ్బంది,ట్రాఫిక్ పోలీసులు పెద్ద ఏత్తున సంఘటన స్థలంలో విధులు నిర్వహించి,ట్రాఫిక్‌ను దారిమళ్ళించి, అగ్ని మంటలను అర్పివేసేందుకు తమవంతు తీవ్రంగా కృషి చేస్తున్నారు. నాంపల్లి స్టేషన్ రోడ్‌లో ఫైర్ యాక్సిడెంట్ జరగడంవల్ల,నాంపల్లి పరిసర ప్రాంతాల్లో వచ్చే వాహనాలను మరో రూట్‌లకు దారిని మళ్ళించి,మంటలను అర్పివేసేందుకు అగ్ని మాపక దళ అధికార సిబ్బంది తమవంతు కృషి చేస్తున్నారని జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి తెలిపారు. నాంపల్లిలోని ఏగ్జిబిషన్ గ్రౌండ్‌కు ప్రజలు రావద్దని, అత్యవసర పరిస్థితుల్లోనే నాంపల్లి బచాయస్,అమర్ ఫర్నిచర్‌వద్దకువచ్చే అత్యవసర వాహనాలను,అంబులెన్స్,అగ్ని మాపక వాహనాలు,డాక్టర్ల వాహనాలను,రెస్క్యూ టీమ్స్ బృందాల వాహనాలనుమాత్రమే అనుమతించాలని పోలీసు అధికారులను ప్రత్యేకంగా ఆదేశించడం జరిగిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. సంఘటన స్థలంవద్ద ఏమ్మెల్సీ,జిల్లా కలెక్టర్,నగర పోలీస్ కమీషనర్,నగర ట్రాఫిక్ అడిషనల్ సి.సి.,ఫైర్ అధికారులు,హైడ్రా అధికారులు,రెవెన్యూ అధికారులు,స్థానిక ప్రజా ప్రతినిధులు నిరంతరం పర్యవేక్షణ చేస్తున్నారు.

## శ్రీ చిత్తరమ్మ దేవి జాతరలో ప్రత్యేక పూజలు నిర్వహించిన కూన శ్రీశైలం గౌడ్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని గాజులరామారంలో ఉన్న ప్రఖ్యాత శ్రీ చిత్తరమ్మ దేవి జాతర సందర్భంగా ఆలయంలో గవ్వాంత పూజలు, మూలమంత్ర జపము, చండీ హోమము, పూర్ణాహుతి, బలిప్రధానం తదితర ప్రత్యేక పూజా కార్యక్రమాలు శనివారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, ఆయన సోదరులు, కంటెస్టెంట్ కార్పొరేటర్ కూన శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయు రారోగ్యాలతో ఉండాలని, శ్రీ చిత్తరమ్మ తల్లి అమ్మవారి కృప, కటాక్షాలు, చల్లని ఆశీస్సులు అందరిపై ఉండాలని ప్రార్థించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు కూన శ్రీశైలం గౌడ్‌ను, ఆయన సోదరుడు శ్రీనివాస్ గౌడ్‌ను శాలువాలతో ఘనంగా సత్కరించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక డివిజన్ నాయకులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



## రైతులకు లాభదాయక వ్యవసాయం దిశగా అధికారుల సమన్వయ ప్రయత్నం అవసరం


### రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల్ల చిన్నారెడ్డి

ముషీరాబాద్ మేజర్ న్యూస్ :రైతులకు లాభదాయక వ్యవసాయం దిశగా అధికారుల సమన్వయ ప్రయత్నం అవసరం అని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల్ల చిన్నారెడ్డి అన్నారు. కేంద్రంలో తెలంగాణ విశ్రాంత వ్యవసాయ అధికారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బాగ్లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన లో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్ర ప్రాణాధికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల్ల చిన్నారెడ్డి, తెలంగాణ రైతు కమిషన్ చైర్మన్ మాజీ ఎమ్మెల్యే కోదండ రెడ్డి,రాష్ట్ర వ్యవసాయ అధికారుల సంఘం చైర్మన్ బి. కృపాకర్ రెడ్డి , గోపాల్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర రైతు కమిషన్ సభ్యులు విష్ణువర్ధన్ రెడ్డి ,తెలంగాణ వ్యవసాయ విశ్రాంత అధికారుల సంఘం ప్రెసిడెంట్ రంగారెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా డాక్టర్ జిల్లెల్ల చిన్నారెడ్డి మాట్లాడుతూ...రైతు లాభపడితేనే రాష్ట్రం బలపడుతుంది. వ్యవసాయాన్ని ఆధునిక సాంకేతికతతో తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడి సాధించేలా మార్చాల్సిన అవసరం ఉందన్నారు. సాయిల్ అనాలసిస్ ఆధారంగా పంటల ఎంపిక ఎరువుల వినియోగం జరిగితే రైతుకు పెట్టుబడి తగ్గి లాభం పెరుగుతుంది అని అన్నారు.నాణ్యమైన విత్తనాలు ప్రభుత్వమే సమకూర్చి పంపిణీ చేస్తే రైతులు మోసపోవడం ఆగుతుంది. పంట మార్పిడి, మైక్రో న్యూట్రియెంట్స్ వాడకం, నీటి పొదుపు పద్ధతులు రైతుకు భవిష్యత్తు చూపిస్తాయి అని పేర్కొన్నారు.రిటైర్ అయినప్పటికీ వ్యవసాయ అధికారులుగా పనిచేసిన అనుభవాన్ని వ్యవసాయ విశ్రాంత అధికారులు ఇంకా వ్యవసాయం పట్ల మక్కువ



తో రైతుల అభ్యున్నతికి పనిచేస్తుండడం అభినందనీయం అన్నారు.రైతు కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి మాట్లాడుతూ. రాష్ట్రంలో వ్యవసాయ రంగ అభివృద్ధికై వ్యవసాయ విశ్రాంత అధికారులు సమర్పించిన నివేదికపై ముఖ్యమంత్రి తో చర్చించి తగు నిర్ణయం తీసుకుంటామని తెలియజేశారు.తెలంగాణ వ్యవసాయ అధికారుల సంఘం చైర్మన్ కృపాకర్ రెడ్డి మాట్లాడుతూ వ్యవసాయ విశ్రాంతి అధికారులు రిటైర్ అయినప్పటికీ సర్వీస్ లో ఉన్న వ్యవసాయ అధికారులు మరియు వ్యవసాయ విస్తరణ అధికారులు పట్ల శ్రద్ధ చూయిస్తూ వారి నైపుణ్యాల ని పెంచుటకై అనేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని తెలిపారు. అదేవిధంగా విశ్రాంత వ్యవసాయ అధికారులు రైతుల బాగు కై ప్రభుత్వానికి సమయానుగుణంగా తగు నివేదికలు సమర్పిస్తున్నారని తెలియజేశారు

## యూసుఫ్ గూడ జీహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్‌గా ఏ. సురేష్ బాధ్యతల స్వీకారం



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: జీహెచ్ఎంసీ యూసుఫ్ గూడ సర్కిల్-38 నూతన డిప్యూటీ కమిషనర్‌గా ఏ. సురేష్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ప్రభుత్వ బదిలీలలో భాగంగా ఆయన పటాన్ చెరు, తెల్లాపూర్ మున్సిపాలిటీల నుంచి ఇక్కడికి బదిలీ అయ్యారు. అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తా: బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ.. యూసుఫ్ గూడ సర్కిల్ పరిధిలో ప్రజల సమస్యలను పరిష్కరించడమే తన ప్రథమ ప్రాధాన్యత అని తెలిపారు. పారిశుధ్యం, డ్రైనేజీ సమస్యలు మరియు మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి సారిస్తామని పేర్కొన్నారు. గతంలో పటాన్ చెరు, తెల్లాపూర్ ప్రాంతాల్లో పని చేసిన అనుభవంతో, ఇక్కడి ప్రజలకు మెరుగైన సేవలందించేందుకు కృషి చేస్తానని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది మరియు పలువురు అధికారులు ఆయనకు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం నేరుగా సంప్రదించవచ్చని ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ సురేష్ సూచించారు.

## సనాతన సాంప్రదాయాలను నాశనం చేస్తున్న బిజెపి



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : సనాతన ఆచారాలను బిజెపి ప్రభుత్వం నాశనం చేస్తుందని వేదిక్ గ్లోబల్ ఫౌండేషన్ అధ్యక్షుడు ఎన్ కె చతుర్వేది పేర్కొన్నారు. మాఘమాసం మౌని అమావాస్య సందర్భంగా ప్రయాగ్ లో స్నానం చేసేందుకు వెళుతున్న అవిమక్తేశ్వరానంద సరస్వతిని బిజెపికి చెందిన యూపీ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా అడ్డుకొని అవమానించిందని ఆయన అన్నారు. ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ సీతా దామోదర్, జాయింట్ సెక్రెటరీ శివరాం ప్రసాద్ లతో కలిసి శనివారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో ఆయన మాట్లాడారు. రెండు వేల ఏండ్లుగా వస్తున్న సనాతన సాంప్రదాయాన్ని అవమానించిన యూపీ ప్రభుత్వం అభిమక్తేశ్వరానంద సరస్వతికి క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. పల్లకిలో ప్రయాగ్ రాజ్ లో ప్రతి ఏటా మాదిరిగా గంగలో స్నానం చేసేందుకు ఆయన వెళుతున్నట్లుగా చెప్పారు. ఈ సమయంలో అక్కడే ఉన్న పోలీస్ అధికారులు స్నానానికి వెళ్లకుండా అడ్డుకొని ఆయన శిష్యుల పై దాడులకు పాల్పడినట్లు చెప్పారు. ఇది హిందూ సాంప్రదాయానికి వ్యతిరేకంగా అభివర్ణించారు. దీనిపై ఆగ్రహించిన స్వామి నిరసన దీక్ష చేపట్టినట్టు తెలిపారు. సనాతన ధర్మం, మన సంస్కృతిని బిజెపి నాశనం చేస్తున్నట్లుగా తెలిపారు. యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ వెంటనే ఈ ఘటనపై స్పందించాలని ఆయన కోరారు.

## ఏ రకంగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో ఉండాలి




హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : జీహెచ్ఎంసీ పరిధిలోని డబుల్ బెడ్ ఇండ్లు సమస్యలతో నిండిపోయాయని, ఆ ఇండ్లలో ఏ రకంగా ఉండాలని డిగ్నిటీ హౌసింగ్ కాలనీ టూ బీహెచ్ కె జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు శైలేష్ సందీప్ రాజ్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

శనివారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జేఏసీ నేతలు మాట్లాడారు. మరో ఏడాది పాటు రాష్ట్ర ప్రభుత్వం ఏఎంసీ సదుపాయం కల్పించాలని కోరారు.

నిర్మాణాలలో పగుళ్ల మరమ్మతులు, మురుగునీటి పారుదల వంటి సమస్యలను జీహెచ్ఎంసీ దృష్టికి తీసుకెళ్లిన పరిష్కారం కాలేదన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి మా సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు విజయ్ బండారి, కార్యదర్శి శివ, జైపాల్, కోశాధికారి శ్రీనివాస్ చారి, సభ్యులు నీలిమ, లక్ష్మీ దేవి, జహంగీర్ పాషా, కుమార్, అనిల్ దుర్గా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సహకారంతో సమస్యలను పరిష్కరించుకుందాం : బసవరాజ్ శ్రీనివాస్






మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : తెలంగాణలో ఉన్న బ్రాహ్మణ సంఘాలన్నిటిని సమన్వయ పరుచుకుని, మనం (బ్రాహ్మణులు) ఎదు ర్కొంటున్న సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకు వెళ్ళి పరిష్కరించుకుందామని బ్రాహ్మణ ఆర్గనై జేషన్ ఫర్ సోషల్ సర్వీస్ (బాస్) చీఫ్ కో- ఆర్డినేటర్ బసవరాజ్ శ్రీనివా స్ అన్నారు. శనివారం సాయంత్రం మల్కాజి గిరి కనక రాజుగారి తోటలో బ్రాహ్మణ ఆర్గనై జేషన్ ఫర్ సోషల్ సర్వీస్ సమావేశం జరిగిం ది. ఈ సమావేశంలో చీఫ్ కో- ఆర్డినేటర్ శ్రీని వాస్ మాట్లాడుతూ, బ్రాహ్మణులు అందరిని ఏకతాటిపైకి తీసుకుని రావడం, బ్రాహ్మణుల కు అండగా నిలవడం, బ్రాహ్మణ వర్గాలలో ఉన్న నిరుపేదలకు ప్రభుత్వ పథకాలను అందించడానికి తోడ్పడటం తమ ముఖ్య ఉద్దేశ్యమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ కి రూ 25 కోట్లు కేటాయించి న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, డిప్యూటీ చీఫ్ మినిస్టర్ భట్టి విక్రమా ర్క విక్రమార్కకి, మంత్రి శ్రీధర్ బాబులకు కృతజ్ఞత తెలియజేశారు. ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నోరి సత్య మూర్తి మాట్లాడుతూ మల్కాజిగిరి మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హనుమంతరావు సహకారంతో మల్కాజిగిరిలోని బ్రాహ్మణుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసు కెళ్లి పరిష్కరిస్తానని తెలిపారు. ఈ సమావే శంలో ఏం విశాస్త్రి, అన్నా వజ్జుల సూర్య ప్రకా ష్, నందిరాజు లక్ష్మీనారాయణ, రామచంద్ర మూర్తి, పంచ గంగేశ్వర్, సాయి, మల్కాజిగిరి కోఆర్డినేటర్ శ్రీ ఎంఎస్ ఆర్ కృష్ణ, సుబ్రహ్మ ణ్యం, ప్రియతం రామకృష్ణ, ఆర్ వై శర్మ, విజయలక్ష్మి, సుధారాణి, హేమలత, భారతి తదితరులు పాల్గొన్నారు

# ఐద్వా కవిసమ్మేళనం..ఫోటో ఎగ్జిబిషన్!!



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః ఐద్వా మహాసభలను పురస్కరించుకుని సుందరయ్య విజ్ఞానకేంద్రంలో రచయిత్రుల కవిసమ్మేళనం నిర్వహించారు. ఫోటో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేసారు. ఐద్వా ఉద్యమ నేపథ్యం, తెలంగాణ సాయుధ పోరాటంలో కమ్యూనిస్టుల పాత్రపై ఫోటో ఎగ్జిబిషన్‌లో ఫోటోలు ఉన్నాయి. మహిళాసాధికారతపై, చైతన్యంపై, ఆధునిక మహిళా ప్రగతిపై ఫోటోలను ప్రదర్శించారు. మహిళలపై హింస,గృహహింస, మహిళల రాజకీయ సాధికారత తదితర అంశాలపై ఫోటోలను ఏరాపటుచేసారు.

# 'కళా వైష్ణవి' సాంస్కృతిక వైభవం!!



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ఃకళావైష్ణవి ఆర్ట్ క్రియేషన్స్, కళా విజయలక్ష్మి ఫణిరాజు ఆధ్వర్యంలో త్యాగరాయగానసభలో భక్త బృంద భజనలు, భక్తిగీతాలు,నృత్య,కవితారవళి-కార్యక్రమాలు జరిగాయి.కార్యక్రమాన్ని కళా విజయలక్ష్మి ఫణిరాజు నిర్వహించారు. కార్యక్రమంలో కళావీఎస్‌జనార్ధనమూర్తి అధ్యక్షులు త్యాగరాయగానసభ పాల్గొన్నారు. కళాసురేష్ బృందంచే భజనావళి, ఆచార్య టి.గౌరీశంకర్(ముఖ్యఅతిథి,పూర్వ రిజిస్ట్రార్ తెలుగు విశ్వవిద్యాలయం), సుమిత్ర కవయిత్రి పాల్గొన్నారు. భక్తిగీతాలను ఆలపించినవారు- చింతలపాటి మూర్తి,ఉదయ్‌కుమార్,అద్దేపల్లి రాధాకృష్ణ,చివలూరి సంయుక్త సుధా భక్తిగీతాలను ఆలపించారు.కళావైష్ణవి,పులగం హర్షతశ్రీ,పులగం కుందనిక శ్రీ -సంప్రదాయ నృత్యాలను ప్రదర్శించారు. కళావైష్ణవి నృత్యప్రతిభ ః కే.మానస చక్రపాణి, సత్యశిరీషా కూతురు -కళావైష్ణవి( గాంధీనగర్ బ్యాంక్ ఆఫ్ బరోడా కాలనీ) 8వ తరగతి చదువుతున్నది. హిమాయత్‌నగర్ శ్రీచైతన్య స్కూల్లో చదువుకుంటుంది. నృత్యగురువు పిన్నా జ్వాలాముఖి.వైష్ణవి ఆర్ట్ క్రియేషన్స్ కళావిజయలక్ష్మి నిర్వహణలో ఈ సాంస్కృతిక కార్యక్రమం జరిగింది. కళావైష్ణవి ప్రదర్శించిన సంప్రదాయ నృత్యం విశేషంగా అలరించింది. సమ్మోహనంగా సాగింది!!

# అంబేద్కర్ యూనివర్సిటీ అభివృద్ధికి విశ్రాంత అధ్యాపకుల సలహాలు అవసరం

## ● వైస్ ఛాన్సలర్ ప్రొ. ఘంటా చక్రపాణి ● యూనివర్సిటీ రిటైర్డ్ అధ్యాపకుల వార్షిక సర్వసభ్య సమావేశం



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: విశ్వవిద్యాలయ సర్వతోముఖాభివృద్ధికి విశ్రాంత అధ్యాపకుల సూచనలు, సలహాలు ఎంతో కీలకమని, వారి అమూల్యమైన అనుభవాన్ని వినియోగించుకోవాలని డా. బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ప్రొ. ఘంటా చక్రపాణి అన్నారు.శనివారం యూనివర్సిటీ ప్రాంగణంలో నిర్వహించిన విశ్రాంత అధ్యాపకుల వార్షిక సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ, విశ్వవిద్యాలయం అనేక అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు.యూనివర్సిటీ పురోగతికి గతంలో పాలనా అనుభవం కలిగిన రిటైర్డ్ టీచర్స్ సూచనలు అత్యంత అవసరమని పేర్కొన్నారు.విశ్రాంత అధ్యాపకుల కోసం యూనివర్సిటీలో ప్రత్యేక లాంజ్ ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. పరిశోధకులకు మార్గదర్శకత్వం వహించడానికి, యూనివర్సిటీ పనుల నిమిత్తం వచ్చే రిటైర్డ్ అధ్యాపకులు ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా విశ్రాంత అధ్యాపకుల సంక్షేమ సంఘం వైస్ ఛాన్సలర్ ప్రొ. ఘంటా చక్రపాణిని ఘనంగా సన్మానించింది. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ విశ్వవిద్యాలయ మాజీ ఉపకులపతి ప్రొ. వి.ఎస్. ప్రసాద్, అసోసియేషన్ అధ్యక్షుడు ప్రొ. ఎస్.వి. రాజశేఖర్ రెడ్డి, కార్యదర్శి ప్రొ. సి. వెంకటయ్య, మాజీ రెక్టార్ ప్రొ. కుప్పుస్వామి రావు, మాజీ రిజిస్ట్రార్లు డా. జి. లక్ష్మా రెడ్డి, డా. పి. కృష్ణారావు, మాజీ డైరెక్టర్లు ప్రొ. రామయ్య, డా. పి. విజయలక్ష్మి పండిట్, డా. బనోత్ లాల్, ప్రొ. ఎం.ఎస్. హయత్, ప్రొ. సరస్వతీ రావు, మల్లా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జాతీయ ఓటర్ల దినోత్సవ అవగాహన




చందానగర్,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కవిత అధ్యక్షత వహించారు.ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ పూలపల్లి వెంకటరమణ మాట్లాడుతూ భారత ఎన్నికల కమిషన్ రాజ్యాంగబద్ధమైన స్వతంత్ర సంస్థ దేశంలో స్వేచ్ఛా యుతంగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహిస్తుందని తెలిపారు. ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రతి పౌరుడు తన ఓటు హక్కును నిబద్ధతతో వినియోగించాలని పిలుపునిచ్చారు. 18 సంవత్సరాలు నిండిన యువత ఓటరుగా నమోదు చేసుకొని తప్పనిసరిగా ఓటింగ్?లో పాల్గొనాలని సూచించారు.ఈ సందర్భంగా విద్యార్థులతో ఓటు హక్కును సద్వినియోగం చేస్తామని, ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా మంచి అభ్యర్థులను ఎన్నుకుంటారని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ అభిజిత్, అధ్యాపకులు డాక్టర్ అనురాధ, ప్రజ్వల, జనార్దన్, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు అమ్మయ్య చౌదరి, శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# జర్నలిస్టుగా 25 ఏళ్లు పూర్తి చేసిన వెంకటేశ్వర్లు వైద్యకు సత్కారం



కూకట్ పల్లి మేజర్ న్యూస్,బాచుపల్లి పరిధిలోని సాయినగర్?లో ఉన్న సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం జర్నలిజం విభాగంలో జర్నలిస్టుగా 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న కరీంనగర్ జిల్లా వెల్గటూరు మండలానికి చెందిన వెంకటేశ్వర్లు వైద్యను విశ్వవిద్యాలయ జర్నలిజం విభాగ హెచ్?వోడీ డా. సిహెచ్. పద్మప్రియ శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా డా. పద్మప్రియ మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో నాలుగో స్తంభమైన జర్నలిజం పేదల పక్షాన, బడుగు--బలహీన వర్గాల పక్షాన నిలబడి వారి సమస్యల స్వరాన్ని నిరంతరం వినిపించాల్సిన బాధ్యత ఉందన్నారు. జర్నలిజం ఎప్పటికప్పుడు ప్రశ్నించే గొంతుగా, ప్రజలలో చైతన్యం, ఆత్మవిశ్వాసం, స్ఫూర్తిని నింపే విధంగా ఉండాలని పేర్కొన్నారు. విలువలతో కూడిన జర్నలిజం నేటి సమాజానికి అత్యంత అవసరమని స్పష్టం చేశారు.జర్నలిజం విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు ప్రజాసారథులుగా మారి సమాజంలో మార్పు కోసం నిరంతరం కృషి చేయాలని ఆకాంక్షించారు. సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయ జర్నలిజం విభాగంలో ఐకమత్యంతో, తోటి విద్యార్థులతో కలిసి సంఘటితంగా కార్యక్రమాలు నిర్వహించడం తనకు ఎంతో సంతోషం కలిగించిందని, ఇదే స్ఫూర్తితో ముందుకు సాగుతూ రాబోయే తరాలకు మార్గదర్శకులుగా నిలవాలని ఆమె సూచించారు.సన్మాన గ్రహీత వెంకటేశ్వర్లు వైద్య మాట్లాడుతూ, తన 25 ఏళ్ల జర్నలిస్టు ప్రయాణంలో అనేక కథనాలు ప్రచురిస్తూ నాణ్యతతో కూడిన వార్తలను అందించి పాఠకుల మన్ననలు పొందానన్నారు. జర్నలిజం విద్యార్థులు తనను సత్కరించి గౌరవించడం ఎంతో ఆనందాన్ని కలిగించిందని, ఈ సత్కారం తన జీవితంలో మరపురానిదిగా నిలిచిపోతుందని తెలిపారు.

# బైబిల్ కాలేజ్‌లో ఉత్తీర్ణులు అయిన విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేత



ఎర్రగడ్డ..మేజర్‌న్యూస్.. ఎల్షా దాయ్ బైబిల్ కాలేజ్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో 25 - 26 బ్యాచ్‌కు నిర్వహించిన శిక్షణా తరగతుల్లో ఉత్తీర్ణులు అయిన 30 మంది విద్యార్థులకు శనివారం సర్టిఫికెట్లను అందజేశారు. ఈ మేరకు కాలేజ్ యాజమాన్యం నిర్వహించిన ఆర్డినేషన్ కార్యక్రమంలో రెవరెండ్ రవికుమార్, రెవరెండ్ డా.సిన్హా ముఖ్యఅతిథులుగా పాల్గొని విద్యార్థులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎల్షా దాయ్ బైబిల్ కాలేజ్ డైరెక్టర్ బీ.స్వామి దాస్, ప్రిన్స్‌పల్ కే.కిరణ్, బిషప్ మోజస్, టీచర్లు సాంసన్ తదితరులు పాల్గొన్నారు.

# రానున్న మున్సిపల్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి : బండి రమేష్

## కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశం




కూకట్ పల్లి మేజర్ న్యూస్ : బూత్ లెవెల్ కమిటీల నియామకానికి త్వరలోనే డివిజన్ స్థాయి నాయకులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ బండి రమేష్ తెలిపారు. బండి రమేష్ అధ్యక్షతన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశం శనివారం మూసాపేటలోని పార్టీ కార్యాలయం హేమ దుర్గా భవన్లో నిర్వహించారు. రానున్న జిహెచ్ఎంసి ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని కార్యకర్తలు, నాయకులను లక్ష్యంతో ఈ సమావేశాన్ని నిర్వహించారు. ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులు పూర్తి స్థాయిలో గెలుపొందేందుకు అనుసరించాల్సిన వ్యూహాలపై కార్యకర్తలు, నాయకుల నుంచి సలహాలు, సూచనలు సేకరించారు.

ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడం, అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి వాటి ఫలాలు అందేలా చూడటం కార్యకర్తల ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు. ఎన్నికల్లో పార్టీ విజయం కోసం నాయకులు, కార్యకర్తలు క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి వెళ్లాలని, ప్రత్యర్థి పార్టీల వ్యూహాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నియోజకవర్గ కాంగ్రెస్ సీనియర్ నాయకులు, బ్లాక్ అధ్యక్షులు, మార్కెటింగ్ కమిటీ సభ్యులు, టెంపుల్ కమిటీ సభ్యులు, డివిజన్ అధ్యక్షులు, బ్లాక్ మహిళా అధ్యక్షురాలు, డివిజన్ మహిళా అధ్యక్షురాలు, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ నాయకులు, మైనారిటీ నాయకులు, ఎస్సీ సెల్, బీసీ సెల్, సేవాదళ్ నాయకులు, కార్యకర్తలు మరియు కాంగ్రెస్ పార్టీ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో 21వ వార్షిక బ్రహ్మోత్సవాలు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : హైదర్‌నగర్ డివిజన్ పరిధిలోని నిజాంపేట్ రోడ్డులో ఉన్న సెవెన్ హిల్స్ కాలనీలో గల శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో శ్రీ పద్మావతి గోదా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వార్ల ఏకవింశ (21వ) వార్షిక బ్రహ్మోత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీ పద్మావతి గోదా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి శ్రీ పుష్పయాగం, సుదర్శన హోమం కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో దేవాలయ ఈఓ శ్రీ సత్యనారాయణ , భక్తులతో కలిసి హైదర్‌నగర్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాదాలు వడ్డించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు మాట్లాడుతూ, నిన్న జరిగిన కల్యాణోత్సవంలో, నేడు నిర్వహించిన శ్రీ పుష్పయాగం మరియు సుదర్శన హోమం కార్యక్రమాల్లో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థ ప్రసా దాలు స్వీకరించడం ద్వారా స్వామివారి కృపకు పాత్రులయ్యారని తెలి పారు. ఈ కార్యక్రమాల్లో పాల్గొన్న భక్తులు, ప్రజలందరికీ ఆ దేవదేవుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ఈఓ సత్యనారాయణ , ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# మోషన్ పిక్చర్ స్టిల్ ఫోటోగ్రఫీ చైర్మన్‌గా ఆర్.వి. అప్పారావు నియామకం

హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : ఎఫ్.టి.పి.సి. ఇండియా తెలుగు రాష్ట్రాల మోషన్ పిక్చర్ స్టిల్ ఫోటోగ్రఫీ చైర్మన్‌గా ఆర్.వి. అప్పారావు నియమితులయ్యారు బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో శనివారం జరిగిన కార్యక్రమంలో ఆయనకు నియామక పత్రాన్ని అందజేసి ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రముఖ నటుడు, తెలుగు ప్రొడ్యూసర్ కౌన్సిల్ జనరల్ సెక్రటరి కె.అశోక్‌కుమార్ మాట్లాడుతూ, ఎఫ్‌టిపీసీ ఇండియా బలోపేతం అవడం ఆనందంగా ఉందన్నారు. అన్ని రంగాల్లో సమర్థులైన వ్యక్తులకు వివిధ పదవులు కల్పించడం ముదావహమని పేర్కొన్నారు. ఎఫ్.టి.పి.సి. ఇండియా జాతీయ అధ్యక్ష, కార్యదర్శులు చైతన్య జంగా, పాకలపాటి విజయ్‌వర్మ మీడియాతో మాట్లాడుతూ, ఫోటో జర్నలిజంలో గత నాలుగు దశాబ్ధాలుగా విశేష అనుభవం గడించిన ఆర్.వి. అప్పారావును నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఫ్రీ ల్యాన్స్ జర్నలిస్టుగా ఫొటోగ్రఫీలో ఎన్నో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అవార్డులు అందుకున్న అప్పారావు ఎంతో ప్రతిభాశీలి అని కొనియాడారు. తన నియామకంతో తమ సంస్థ మరింత బలోపేత అవుతుందని పేర్కొన్నారు. అనంతరం అప్పారావు మీడియాతో తనపై నమ్మకం ఉంచి ఎఫ్.టి.పి.సి. ఇండియాలో తెలుగు రాష్ట్రాల మోషన్ పిక్చర్ స్టిల్ ఫొటోగ్రఫీ చైర్మన్‌గా నియమించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఫిల్మ్ టూరిజంలో తనవంతు పాత్రను ఇతోధికంగా పోషిస్తానని పేర్కొన్నారు. విశేషంగా పేరుప్రఖ్యాతలున్న సంస్థలో తాను కూడా భాగస్వామ్యం కావడం అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. సంస్థ అభివృద్ధి కోసం శాయశక్తులా కృషి చేస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో బాలీవుడ్ నటి తన్య మంజుందర్, దర్శకుడు వి.సముద్ర, బిగ్‌బాస్ సాని, నటుడు, తెలంగాణ మూవీ అండ్ టీవీ డిజిటల్ ఆర్టిస్ట్ యూనియన్ అధ్యక్షుడు అన్నంగి రాజశేఖర్, మధుకర్, ఈశ్వర్, కిరణ్ బెజాడి తదితరులు పాల్గొన్నారు.



# నైపుణ్యాభివృద్ధే భవితకు భరోసా

## గీతం ఆతిథ్య ఉపన్యాసంలో స్పష్టీకరించిన సీనియర్ డేటా సైంటిస్ట్ ప్రవీణ్ కుమార్



హైదరాబాద్,మేజర్ న్యూస్ ప్రతినిధి: పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా కృత్రిమ మేధస్సు, డేటా సైన్సుల్లో నైపుణ్యాభివృద్ధి సాధించాలని,అప్పుడు ఉద్యోగాలే మనను వెతుక్కుంటూ వస్తాయని ఆమ్జెన్ ఇండియా సీనియర్ డేటా సైంటిస్ట్, ఏఐ లీడ్ ప్రవీణ్ కుమార్ అన్నారు. గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ లోని గణితం, గణాంకాల విభాగం ఆధ్వర్యంలో 'నేర్చుకోవడానికి, నిర్మించడానికి, వినియోగించడానికి అవసరమైన కృత్రిమ మేధస్సు ప్రాథమికాంశాలు' అనే అంశంపై శనివారం ఆయన ఆతిథ్య ఉపన్యాసం చేశారు. డేటా సైన్స్, అనలిటిక్స్, కృత్రిమ మేధస్సులో దాదాపు 14 ఏళ్లకు పైగా ఆయనకున్న పరిశ్రమ అనుభవాన్ని ఉపయోగించి, ప్రవీణ్ కుమార్ వాస్తవ ప్రపంచంలో కృత్రిమ మేధస్సు పరిష్కారాలను నేర్చుకోవడం, నిర్మించడం, వినియోగించుకోవడంపై ఆచరణాత్మక విధానాలతో కూడిన విలువైన అంతర్దృష్టులను పంచుకున్నారు. పరిశ్రమ అంచనాలు, ఆరోగ్య సంరక్షణ, కేంద్రీకృత కృత్రిమ మేధస్సు వినియోగం, జనరేటివ్ ఏఐలో ఉద్భవిస్తున్న ధోరణులను ఆయన ప్రముఖంగా ప్రస్తావించారు. ఇది విద్యార్థులకు ఆ రంగంలో ప్రస్తుత, భవిష్యత్తు అవకాశాలపై స్పష్టమైన దృక్పథాన్ని ఏర్పరచింది. ఈ కార్యక్రమంలో గీతం, ఇతర కళాశాలల ఎమ్మెస్సీ డేటా సైన్స్ విద్యార్థులు, పలువురు అధ్యాపకులు దాదాపు 300 మంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ప్రొఫెసర్ బీ.ఎం.నాయుడు, ప్రిన్సిపాల్ డాక్టర్ మోతహర్ రెజా హాజరయ్యారు. పరిశ్రమ-విద్యా సహకారాన్ని బలోపేతం చేయడంలో గీతం నిబద్ధతను వారు ప్రోత్సహించారు. ఈ ఆతిథ్య ఉపన్యాస కార్యక్రమాన్ని గణిత, గణాంక విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ డి.మల్లికార్జునరెడ్డి సమన్వయం చేశారు.

# గ్రేటర్ ఎన్నికలలో పోటీ చేస్తా...గౌతంనగర్ డివిజన్ లో గెలిచి చూపిస్తా : ఠాగూర్ అరుణ్ సింగ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : త్వరలో జరగబోయే గ్రేటర్ ఎన్నికలలో గౌతంనగర్ డివిజన్ నుంచి పోటీ చేస్తా... భారీ మెజారిటీతో గెలిచి చూపిస్తా అని ప్రముఖ సంఘ సేవకుడు జయగిరి లక్ష్మీ నరసింహస్వామి ఆలయ చైర్మన్ఠా ఠాగూర్ అరుణ్ సింగ్ ధీమా వ్యక్తం చేశారు. గత కొన్నేళ్లుగా తాను చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలే తన విజయానికి నాంది కాబోతున్నాయని ఆయన తెలిపారు. ముఖ్యంగా
గౌతంనగర్ డివిజన్ ప్రజలు వచ్చే ఎన్నికల్లో మంచి మార్పు కోరుతున్నారని, అంగ అర్థబలం పుష్కలంగా ఉన్న తను
అందరికీ అందుబాటులో ఉంటుండటంతో ఈ దఫా జీహెచ్ ఎంసీ ఎన్నికల బరిలో నిలవాలని గౌతంనగర్ డివిజన్ ప్రజలు కోరుతున్నారని తెలిపారు. అటు ఆధ్యాత్మిక, ఇటు సామాజిక సేవకు అంకిత మైన తన పని తీరు చూసి నా నాయకత్వాన్ని ప్రజలు కోరుకుంటున్నట్లు ఆయన చెప్పారు. ఆలయ చైర్మన్ గా తాను చేసిన సేవా కార్యక్రమాల పట్ల ప్రజలు ఎంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారని ఆయన తెలిపారు. గౌతంనగర్ డివిజన్ ప్రజల ఆదరణ, ఆశీస్సులు పుష్కలంగా ఉండటంతో తాను, ఇక్కడి నుంచే పోటీ చేయాలని నిర్ణయించినట ఆయన చెప్పరు. తను గెలిస్తేనే గౌతంనగర్ డివిజన్ అభివృద్ధి, పేద ప్రజల సంక్షేమం సాధ్యపడుతుందన్నారు. తన అనుచరులు, వివిధ కాలనీల ప్రజలందరి అభీష్టం మేరకు గ్రేటర్ ఎన్నికలలో పోటీకి దిగుతున్నానని అరుణ్ సింగ్ చెప్పారు. తనను గెలిపిస్తే గౌతంనగర్ డివిజన్ అభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు. అన్ని వర్గాల ప్రజల అండ దండలు తనకు ఉన్నాయన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా గౌతంనగర్ డివిజన్ లో సామాజి క సేవా కార్యక్రమాలతో పాటు ఆలయాల అభివృద్ధికి, గణప తి నవరాత్రి ఉత్సవాలు, దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు, పేద విద్యార్థులకు చదువు కోసం ఆర్థిక సహాయం చేశానని చెప్పారు. పేద మహిళల వివాహానికి తన వంతు ఆర్థిక సహాయం అందజేశానని గుర్తు చేశారు. ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలతో పాటు అన్ని వర్గాల ప్రజల అండదండలు తనకు ఉన్నాయని చెప్పారు. రానున్న జిహెచ్ఎంసి ఎన్నిక లలో ఏ పార్టీ తనకు టికెట్ ఇచ్చినా గెలిచి తీరుతానని ఆయన ధీమా వ్యక్తం చేశారు. రానున్న రోజులలో ప్రజల సంక్షేమం కోసం విస్తృతంగా సేవా కార్యక్రమాలు నిర్వహించ నున్నట్లు ఠాగూర్ అరుణ్ సింగ్ వెల్లడించారు.

# గౌతమ్‌నగర్ ప్రభుత్వ పాఠశాలలో స్కూల్ బ్యాగుల పంపిణీ




కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని ఫతేనగర్ డివిజన్ గౌతమ్‌నగర్‌లో ఉన్న ప్రభుత్వ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శనివారం విద్యార్థులకు స్కూల్ బ్యాగులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకుడు కంచి మహేందర్ ముఖ్యంగా పాల్గొని విద్యార్థులకు బ్యాగులు అందజేశారు. పేద మధ్యతరగతి విద్యార్థుల విద్యాభివృద్ధే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు కంచి మహేందర్ తెలిపారు. విద్యార్థులను చదువులో మరింత ప్రోత్సహించేందుకు ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం ఎంతో అవసరమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు బల్లేష్, మోర అశోక్, ప్రమోద్, సురేష్, బేతి రమేష్, రాధేశ్యామ్, చిన్న, నాగరాజ్, నంద కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీమాతా యోగ అన్నపూర్ణేశ్వరి అమ్మవారి 26వ వార్షిక మహోత్సవం

కూకట్ పల్లి మేజర్ న్యూస్ :కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం మహదేవపురం లేఅవుట్‌లో వెలసిన శ్రీమాతా యోగ అన్నపూర్ణేశ్వరి అమ్మవారి 26వ వార్షిక మహోత్సవం శనివారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు జగన్ గురూజీ దేశాల్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ బండి రమేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయంలో నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహోత్సవంలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని కుంకుమార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులతో ఆలయ ప్రాంగణం కళకళలాడింది. ఈ కార్యక్రమంలో గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, సంజీవరావు, నలిని కాంత్, శివ చౌదరి, గోపాల్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.



# ధరణి నగర్ నాలా విస్తరణ పనుల పరిశీలన

## పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ధరణి నగర్ నాల విస్తరణ పనులలో భాగంగా అసంపూర్తిగా మిగిలిపోయిన నాల విస్తరణ నిర్మాణ పనులను పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ ఎస్ఎన్డిపి ఇంజనీరింగ్ విభాగం అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ, నాలల విస్తరణ పనుల ద్వారా ఎన్నో ఏళ్లుగా కొనసాగుతున్న వరద ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ధరణి నగర్ కాలనీలో అసంపూర్తిగా మిగిలిపోయిన నాల విస్తరణ పనులను ఎలాంటి జాప్యం లేకుండా త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ఎన్నో ఏళ్లుగా వరదల సమయంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని, ఇకపై అలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా పటిష్ట చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు. నాలల విస్తరణ పనుల వల్ల లోతట్టు, ముంపు ప్రాంతాలకు గణనీయమైన ఉపశమనం లభించిందని, ప్రజా అవసరాల దృష్ట్యా ఈ పనులకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని, పనుల వేగాన్ని పెంచి యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని సూచించారు. ఇరిగేషన్, ఎస్ ఎన్ డి పి అధికారుల మధ్య సమన్వయ లోపం కారణంగా చెరువుల సుందరీకరణ పనులు నిలిచిపోయాయని, నాల విస్తరణ పనుల్లో జాప్యం జరుగుతోందని గాంధీ ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో శంకుస్థాపన చేసిన నాల విస్తరణ పనులు అసంపూర్తిగా మిగిలిపోయాయని, వాటిని వెంటనే పూర్తి చేయాలని, 8 మీటర్లతో ఆపకుండా అవసరాన్ని బట్టి 20, 40 మీటర్ల వరకు విస్తరణ చేపట్టి కాలయాపన లేకుండా పనులు ముగించాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. నాలల విస్తరణ పనుల సమయంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలని, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ప్రత్యామ్నాయ మార్గాలు ఏర్పాటు చేయాలని, నీటి ప్రవాహం సాఫీగా సాగేందుకు సరైన లెవల్స్ నిర్ధారించి పనులు చేపట్టాలని సూచించారు. వర్షాకాలానికి ముందే పనులు పూర్తి చేసి వరద ముంపు సమస్య మళ్లీ పునరావృతం కాకుండా చూడాలని స్పష్టం చేశారు. నాలల విస్తరణతో పాటు ఆర్ సి సి బాక్స్ డ్రైన్ నిర్మాణం వల్ల ప్రజలకు శాశ్వత ఉపశమనం కలుగుతుందని తెలిపారు. పనుల్లో నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకూడదని, నాణ్యత ప్రమాణాలతోనే పనులు పూర్తి చేయాలని అధికారులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. నాలల విస్తరణ పనులపై ఏవైనా సమస్యలు ఎదురైతే తన దృష్టికి తీసుకువస్తే తప్పకుండా పరిష్కరిస్తానని, ప్రజలకు తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని ఆరెకపూడి గాంధీ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిఈ దీరజ్, నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, కాశినాథ్ యాదవ్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి పాదయాత్ర





గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని మంజీరా డైమండ్ హైట్స్ కాలనీలో స్థానిక సమస్యలపై కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి జిహెచ?ంసి అధికారులతో కలిసి పాదయాత్ర నిర్వహించారు. కాలనీ వీధుల్లో పర్యటించి ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకున్నారు.కాలనీవాసులు పెండింగ్?లో ఉన్న సీసీ రోడ్లను పూర్తి చేయాలని కోరగా, సీసీ రోడ్లకు ఇప్పటికే సాంక్షన్ మంజూరైంది, త్వరలో పనులు ప్రారంభమవుతాయని కార్పొరేటర్ హామీ ఇచ్చారు.అలాగే పార్కుల అభివృద్ధి, ఓపెన్ జిమ్, చిల్డ్రన్ ప్లే ఎక్విప్మెంట్, వాకింగ్ ట్రాక్, వీధి దీపాల మరమ్మతులు, శుభ్రత, డ్రైనేజీ నిర్వహణ పై చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. ప్రజా సమస్యలకు శాశ్వత పరిష్కారమే లక్ష్యంగా అభివృద్ధి పనులు కొనసాగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిహెచ?ంసి ఇంజనీరింగ్ విభాగం ఏఈ భాస్కర్, మంజీరా డైమండ్ హైట్స్ అధ్యక్షుడు పి.ఆర్. రావు, అధ్యక్షుడు సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి సుందర చరి, జాయింట్ సెక్రటరీ సుమంత్, కాలనీ వాసులు మనోజ్, రామచంద్ర రెడ్డి, గోవర్ధన్, మదన్, రాకేష్, గోపాల్, శేఖర్ రెడ్డి, శశి, రజని, హేమ, సీనియర్ నాయకులు శేఖర్, సుమన్, వెంకటేష్, రంగస్వామి, చిన్న, నర్సింగ్ రావు, వర్క్ ఇన్స్పెక్టర్ లక్ష్మణ్, స్థానిక నేతలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ పద్మావతీ సమేత శ్రీ వేంకటేశ్వర ఆలయంలో ఆకట్టుకున్న సంగీత కచేరి





వనస్థలిపురం,మేజర్న్యూస్ఃవనస్థలిపురం భక్త సమాజం – శ్రీశ్రీశ్రీ పద్మావతీ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయం వారి సహాయ సహకారాలతో స్వర్గీయ కొండేపూడి శ్రీనివాసరావు ప్రేరణతో ఉత్తరాన పుణ్యకాలంలో నిర్వహించే స్వర మంజరి నారి నాద గాత్ర నిరాజనం కార్యక్రమం శ్రీశ్రీశ్రీ పద్మావతీ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయం కళా వేదికపై ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన గావించిన శ్రీ మతి పర్వత వర్ధిని, శ్రీ మతి రుక్మిణి నాగేశ్వర్‌రావు లు భక్తి సంగీత కచేరి కార్యక్రమం నిర్వహించారు. శ్రీ పంచమి పరవాడని పురస్కరించుకొని సంగీత స్వర వదుశిమని శ్రీ మతి పర్వత వర్దని, సంగీత విశారద శ్రీ మతి రుక్మిణి నాగేశ్వర్‌రావు లు సరస్వతి మాతకు గాత్రంతో నీరాజనాన్ని అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా దేవాలయం కమిటి చైర్మన్ కొలిశెట్టి లక్ష్మయ్య, కాలనీ అధ్యక్షులు పింగళి సాంబశివరావు, యం.ఎస్.కె ప్రభు, ప్రత్యేక అతిధి తాతా హనుమంతరావు విచ్చేశారు. కార్యక్రమం ఆధ్యంతం జన రంజకంగా సంగీత కీర్తనలతో సాగింది. కార్యక్రమానికి వ్యాఖ్యతగా వి. సూర్యప్రకాష్, నిర్వహణ సహకారం సీతారామశర్మలతో పాటు పలువురు ప్రముఖులు, కాలనీల వాసులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కార్యక్రమ నిర్వాహకులను కాలనీల వాసులు, సంగీత ప్రియులు అభినందిస్తు ఇలాంటి కార్యక్రమాలు సీనియర్స్ సిటిజన్స్‌కు ఎంతో ఆహ్లాదాన్ని కలిగిస్తాయన్నారు. కార్యక్రమ ంలో పాల్గొన్న అతిధులు, కాలనీల వాసులకు వనస్థలిపురం భక్త సమాజం తరపున సిహెచ్ .వి.ఆర్.కె మూర్తి కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపారు.

# హిందూ ఐక్యతను చాటుందాం : ఆకుల సతీష్



కొంపల్లి మేజర్ న్యూస్ : చలో బాలాపూర్ ధర్మ రక్షణ సభ కార్యక్రమానికి కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధి నుంచి హిందూ బంధువులు భారీ సంఖ్యలో పాల్గొని హిందూ ఐక్యతను చాటుందామని ఆకుల సతీష్ అన్నారు. శనివారం కుత్బుల్లాపూర్ నుంచి హిందూ ఐక్యతను చాటుతూ ఉత్సాహభరిత నినాదాలతో బాలాపూర్ దిశగా శాంతియుతంగా, గంభీరంగా తరలివెళ్లారు. ఈ సందర్భంగా ఆకుల సతీష్ మాట్లాడుతూ హిందూ సమాజం ఏకతాటిపై నిలబడి ధర్మ పరింక్షణకు కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. కార్యక్రమం అంతటా భక్తి, శక్తి, ఐక్యత స్పష్టంగా కనిపించాయని పేర్కొన్నారు. హిందూ సమాజ ఐక్యతే ధర్మ రక్షణకు మూలమని, భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలు మరింత బలంగా నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాదవులు, వరాల మహేష్, నల్ల జై శంకర్ గౌడ్, కంది శ్రీరాములు, రమేష్ వేముల, పులి బలరాం, మనీష్, శ్యామ్ రెడ్డి, విఠల్ తదితర ప్రముఖులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# 'సీఎంఆర్ఎఫ్' పేదలకు వరం

## ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు ఓ వరమని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. మౌలాలి డివిజన్ ఆర్టీసీ కాలనీ కృష్ణా నగర్ కు చెందిన షైరన్ అనారోగ్యంతో బాధపడు తుంది. తనకు మెరుగైన వైద్య చికిత్స కోసం ఆర్థిక సహాయం అందజే యాలని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వానికి 'సీఎంఆర?ఫ్' ద్వారా దరఖాస్తు చేసుకుంది. ఆమె దరఖాస్తు పరిశీలించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సీఎం ఆర?ఫ్ ద్వారా రూ.4,00, 000 మంజూరు చేశారు. సంబంధిత ఎల?సీ పత్రాన్ని శనివారం ఎమ్మెల్యే, తన క్యాంప్ కార్యాలయంలో బాధితురాలుకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజ శేఖర్ రెడ్డి మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతున్న పేద మధ్య తరగతి ప్రజలు మెరుగైన వైద్య చికిత్స పొందడానికి సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో దోహద పడుతుందన్నా రు. అర్హులైన వారు దీనిని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్ర మంలో బీఆర?స్ నాయకులు నవాబ్, సలీమ్, మోసిన్, యబా తదితరులు పాల్గొన్నారు.



# బీసీ ఫెడరేషన్ కులాలకు ప్రత్యేక కార్పోరేషన్ ఏర్పాటు చేయాలి

**- కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌ను అమలు చేయాలి - సోమవంశ క్షత్రీయ చైతన్య సమితి రాష్ట్ర అధ్యక్షుడు బొరెద ప్రవీణ్ కుమార్**



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తెలంగాణ బీసీ ఫెడరేషన్ కులాలకు ప్రత్యేక కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని, అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన కామారెడ్డి డిక్లరేషన్‌ను తూచా తప్పకుండా అమలు చేయాలని సోమవంశ క్షత్రీయ చైతన్య సమితి రాష్ట్ర అధ్యక్షుడు బొరెద ప్రవీణ్ కుమార్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ మేనిఫెస్టో అభయ హస్తం పేజీ నెంబర్ 16లో ఉన్న ఏడవ అంశంగా పేర్కొన్న బీసీ ఫెడరేషన్ కులాల సమగ్ర అభివృద్ధికి కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని ప్రభుత్వం ప్రకటించిందని బొరెద ప్రవీణ్ కుమార్ గుర్తు చేశారు. ఈ మేరకు సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసన మీడియా సమావేశంలో సోమవంశ క్షత్రీయ చైతన్య సమితి రాష్ట్ర అధ్యక్షుడు బొరెద ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ దశాబ్దాల పర్యంతం ఆర్థికంగా, సామాజకంగా అత్యంత వెనుక బడ్డామన్నారు. సారోళ్లు సోమవంశ క్షత్రీయులు, వంజర, ఆరెకటిక సూర్యవంశ క్షత్రీయ కులం, ఫకీర్, శిష్ట కరణం కులం, తుర్కాక్ కాశీ కుల, ఫకీర్, బొందిల కులం ఇలా అత్యంత వెనుక బడిన 17 సచార సామాజిక వర్గాలను ఆదుకోవాలన్నారు. సారోళ్లు, సోమవంశ క్షత్రీయుల పేరుతో కొనసాగుతున్న తమ కుల సంఘీయులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. 1994 సంవత్సరంలోనే సారా బట్టీలను నాటి ప్రభుత్వం నిషేధించిందని, అప్పటి నుండి తమ కుల సంఘీయులు చెల్లా చెదురయ్యారన్నారు. ఇప్పటికీ సారోళ్ల కుల సంఘీయులు ఆర్థికంగా అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని, ప్రభుత్వం వీరిని ఆదుకునేందుకు తక్షనమే కాంగ్రెస్ మేనిఫెస్టోను అమలు చేసి బీసీ ఫెడరేషన్ కులాలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ మీడియా సమావేశంలో తెలంగాణ బీసీ ఫెడరేషన్ కులాల సమితి రాష్ట్ర అధ్యక్షుడు బెల్లం దుర్గారావు, ప్రధాన కార్యదర్శి కీర్తి యుగంధర్ , సంఘం నాయకులు జాజేరావ్ వేదాకర్ తదితరులు పాల్గొన్నారు.

# రోస్టర్ పాయింట్లతో మాలలకు తీరని అన్యాయం



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : దళితుల వర్గీకరణ ఫలితంగా మాలలకు రోస్టర్ పాయింట్ల విధానంతో అన్ని రంగాల్లో తీవ్ర అన్యాయం జరుగుతుందని జాతీయ మాలల ఐక్యవేదిక జాతీయ అధ్యక్షుడు కర్ణం కిషన్ పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో సంఘం జాతీయ ముఖ్య సలహాదారులు దాసరి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు ఆవుల సుధీర్, రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ మల్లేష్ లతో కలిసి జాతీయ అధ్యక్షుడు మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాలల ఓట్లతోనే అధికారంలోకి వచ్చిందని అన్నారు. అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాలలకు తీవ్ర అన్యాయం చేశాడని ఆవేదన చెందారు. రోస్టర్ పాయింట్లు 22 నుంచి ఏడుకు కుదించాలని అన్నారు. జనాభాకు అనుగుణంగా రాబోయే జిహెచ్ఎంసి ఎన్నికల్లో దళితులకు 56 స్థానాలను కేటాయించాలని డిమాండ్ చేశారు. జనరల్ స్థానాల్లో సైతం దళితులకు టికెట్ ఇస్తే ఆ పార్టీకి తాము అండగా నిలుస్తామని అన్నారు. తమ జనాభాకు అనుగుణంగా రిజర్వేషన్లను కచ్చితంగా అమలు చేయాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శి మన్నే రంగ , గ్రేటర్ హైదరాబాద్ ఇన్చార్జి మారుతి, ఆర్గనైజింగ్ సెక్రటరీ చంద్రమోహన్, బిట్ల బాలు, మూర్తి, మంగ తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ ఏ.ఎస్. రావు నగర్‌లోని శ్రీ విద్య స్కూల్‌లో ఘనంగా వసంత పంచమి వేడుకలు..





హైదరాబాద్, మేజర్ న్యూస్ :విద్య, జ్ఞానాలకు అధిష్ఠాత్రి అయిన చదువుల తల్లి సరస్వతి దేవిని స్మరించుకునే వసంత పంచమి పర్వదినాన్ని డాక్టర్ ఏ.ఎస్. రావు నగర్‌లోని శ్రీ విద్య స్కూల్‌లో అత్యంత భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపాల్ శారదా రాజేశ్వర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమాలు విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సమక్షంలో ఆధ్యాత్మిక వాతావరణంలో సాగాయి.వసంత పంచమి సందర్భంగా ఉదయం ప్రత్యేక హోమంతో వేడుకలు ప్రారంభమయ్యాయి. అనంతరం సరస్వతి దేవికి పుష్పాలు, పండ్లు సమర్పిస్తూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద మంత్రోచ్ఛారణల మధ్య జరిగిన హోమం, పూజ కార్యక్రమాలు పాఠశాల ప్రాంగణాన్ని భక్తిమయంగా మార్చాయి. విద్యార్థులు సంప్రదాయ వేషధారణలో పాల్గొని సరస్వతి వందనాలు పాడుతూ కార్యక్రమాలకు మరింత శోభను చేకూర్చారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శారదా రాజేశ్వర్ మాట్లాడుతూ, విద్యార్థుల జీవితాల్లో జ్ఞానం, క్రమశిక్షణ, సంస్కారాలు అత్యంత ముఖ్యమని అన్నారు. వసంత పంచమి వంటి పర్వదినాలు విద్యార్థుల్లో ఆధ్యాత్మిక భావనను పెంపొందించడంతో పాటు చదువుపై మరింత ఆసక్తి కలిగిస్తాయని పేర్కొన్నారు. సరస్వతి దేవి ఆశీస్సులతో విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు చిన్న చిన్న సాంస్కృతిక ప్రదర్శనలు, భక్తి గీతాలు, శ్లోక పఠనం నిర్వహించారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు ఆశీర్వచనాలు అందించి చదువులో ముందుకు సాగాలని ప్రోత్సహించారు. తల్లిదండ్రులు కూడా పెద్ద సంఖ్యలో హాజరై ఈ వేడుకలను తిలకించారు.విద్యా సంస్థల్లో సంప్రదాయ పండుగల నిర్వహణ విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి దోహదపడుతుందని, భవిష్యత్తు తరాలకు భారతీయ సంస్కృతి విలువలను చేరువ చేస్తుందని పాల్గొన్న ఉపాధ్యాయులు అభిప్రాయపడ్డారు. మొత్తం మీద శ్రీ విద్య స్కూల్‌లో నిర్వహించిన వసంత పంచమి వేడుకలు భక్తి, సంస్కృతి, విద్యల సమ్మేళనంగా విజయవంతంగా ముగిశాయి.

# సదరన్ ట్రావెల్స్ 'హాలిడే మార్ట్' ప్రారంభం

**దేశీయ అంతర్జాతీయ టూర్లపై భారీ ఆఫర్లు**



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : భారతదేశంలోని ప్రముఖ, విశ్వసనీయ ట్రావెల్ బ్రాండ్లలో ఒకటైన సదరన్ ట్రావెల్స్ తమ వార్షిక ఫ్లాగ్‌షిప్ సేల్ "హాలిడే మార్ట్"ను అధికారికంగా ప్రారంభించింది. ఈ ప్రత్యేక ట్రావెల్ ఫెస్టివల్‌లో దేశీయ, అంతర్జాతీయ టూర్ ప్యాకేజీలపై భారీ డిస్కౌంట్లు, క్యాష్‌బ్యాక్‌లు మరియు ప్రత్యేక ఆఫర్లు అందుబాటులోకి తీసుకువచ్చినట్లు సంస్థ ప్రకటించింది. జనవరి 24 నుంచి ప్రారంభమైన ఈ సేల్ ద్వారా ప్రయాణికులు తమ కలల విహారయాత్రలను ఆకర్షణీయమైన ధరల్లో బుక్ చేసుకునే అవకాశం పొందనున్నారు.హాలిడే మార్ట్‌లో దేశీయ , అంతర్జాతీయ ప్యాకేజీలపై రూ.58,000 వరకు క్యాష్‌బ్యాక్, ఉచిత ఆఫర్లు, ఎర్లీ బర్డ్ డీల్స్, పరిమిత కాలపు ఆఫర్లు మరియు సులభమైన ఈఎంఐ సదుపాయాలు అందిస్తున్నట్లు సదరన్ ట్రావెల్స్ తెలిపింది. కేవలం రూ.5,000 టోకెన్ అమౌంట్ చెల్లించి బుకింగ్‌ను నిర్ధారించుకునే సౌకర్యాన్ని కూడా కల్పించింది. ఈ మొత్తాన్ని ఎంపిక చేసిన టూర్ ప్యాకేజీలో సర్దుబాటు చేయనున్నట్లు పేర్కొంది. ఈ సందర్భంగా సదరన్ ట్రావెల్స్ మేనేజింగ్ డైరెక్టర్ కృష్ణ మోహన్ అలపాటి మరియు జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ వెంకట ప్రవీణ్ కుమార్ అలపాటి మాట్లాడుతూ, "నాణ్యమైన ప్రయాణ అనుభవాలను ప్రతి భారతీయ కుటుంబానికి మరింత సులభంగా అందుబాటులోకి తీసుకురావాలనే ఉద్దేశంతో హాలిడే మార్ట్‌ను రూపొందించాం. దేశీయ, అంతర్జాతీయ మరియు ఆధ్యాత్మిక టూర్లకు విశేష స్పందన లభిస్తుందని ఆశిస్తున్నాం" అని తెలిపారు. ఇటీవల దేశీయంగా అయోధ్య, వారణాసి, కామాఖ్య వంటి ఆధ్యాత్మిక కేంద్రాలు, హిమాచల్ ప్రదేశ్, రాజస్థాన్, కేరళ వంటి పర్యాటక ప్రాంతాలు అధిక డిమాండ్‌ను నమోదు చేస్తున్నాయని సంస్థ వెల్లడించింది. అంతర్జాతీయంగా యూరప్, ఆస్ట్రేలియా, జపాన్, చైనా, శ్రీలంక, వియత్నాం, దక్షిణాఫ్రికా తదితర గమ్యస్థానాలు ప్రయాణికులను ఆకర్షిస్తున్నాయి. ఈ సంవత్సరం 2,500కి పైగా గ్రూప్, కస్టమైజ్డ్ టూర్ ప్యాకేజీలను సదరన్ ట్రావెల్స్ అందుబాటులోకి తీసుకువచ్చింది. హాలిడే మార్ట్ అన్ని సదరన్ ట్రావెల్స్ బ్రాంచ్‌లలో మరియు ఆన్లైన్‌లో అధికారిక వెబ్సైట్ ద్వారా అందుబాటులో ఉందని సంస్థ తెలిపింది.

# బీసీల హక్కుల సాధనకై కలాలను పదునుపెట్టాలి

**-జననాయక', 'కర్పూరీ ఠాకూర' పుస్తకాల ఆవిష్కరణ !!**

ముషీరాబాద్ మేజర్ న్యూస్ : ఎన్నెన్నో మహోద్యమాలకు పాదువేసిన కొండా లక్ష్మణ్‌బాపూజీ జలదృశ్యం ప్రదేశం నుంచి బీసీల ఉద్యమకొండ లక్ష్మణ్‌బాపూజీ విగ్రహం సాక్షిగా బీసీ కవులు, రచయితలు, విద్యావేత్తలు బీసీల హక్కుల సాధన ఉద్యమానికి తమ కలాలను పదునెక్కిస్తామని ప్రతిజ్ఞ చేశారు. హైదరాబాద్‌లో త్వరలో బీసీ కవులు, రచయితల మహాసమ్మేళనాన్ని నిర్వహించి బీసీ సాహిత్య, సాంస్కృతిక ఉద్యమాన్ని ముందుకు తీసుకుపోవాలని బీసీ సాహితీవేత్తలు నిర్ణయించారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలుకు సాహిత్య, సాంస్కృతికక రంగం క్రియాశీలక పాత్ర పోషించాలని తీర్మానించారు. కర్పూరీ ఠాకూర్ 102వ జయంతి సందర్భంగా ట్యాంక్‌బండ్‌పై గల కొండా లక్ష్మణ్‌బాపూజీ విగ్రహంవద్ద శనివారం నాడు జూలూరు గౌరీశంకర్ సంపాదకత్వంలో వెలువడిన జననాయక కర్పూరీ ఠాకూర్‌పై కవితా సంకలనం, జన నాయక్ కర్పూరీ ఠాకూర పై వ్యాససంకలనం రెండు పుస్తకాలను రిటైర్డ్ జస్టిస్ చంద్రకుమార్, లాల్‌నీల్ రూపకర్త, సామాజిక ఉద్యమకారుడు జి.రాములు ఆవిష్కరించారు. బీసీలు ప్రత్యామ్నాయ శక్తిని సృష్టించాలి:- రిటైర్డ్ జస్టిస్ చంద్రకుమార్ రిటైర్డ్ జస్టిస్ చంద్రకుమార్ మాట్లాడుతూ బీసీల హక్కుల రిజర్వేషన్లు తొలిసారిగా అమలు చేయడం వల్లనే కర్పూరీ ఠాకూర్ పదవి కోల్పోవలసి వచ్చిందన్నారు. బీహార్ ప్రజల మనస్సుల్లో అట్టడుగు వర్గాల ప్రజల మదిలో కర్పూరీ మచ్చలేని నాయకుడిగా నిలిచిపోయారన్నారు.

బీసీల హక్కుల సాధనకై త్వరలో కవులు, రచయితల సమ్మేళనం:- జూలూరు గౌరీశంకర్ బీసీ కవులు, రచయితలు, కళాకారులు ముక్తకంఠంతో గర్జిస్తూ తమ హక్కుల కోసం సాగవలసిన సమయం ఆసన్నమైందన్నారు. ఎన్నో చారిత్రక మలుపులకు కేంద్రమైన జలదృశ్యం నుంచే కవులు, రచయితలు నేడు ప్రతిజ్ఞ తీసుకుంటున్నారని అన్నారు.సంగిశెట్టి శ్రీనివాస్

: వనపట్ల సుబ్బయ్య ప్రంగించారు

బీసీ మహిళారిజర్వేషన్లకై పోరాటం:-చేయాలని కవయిత్రి



జ్వలిత అన్నారు ప్రఖ్యాత రచయిత జ్వలిత మాట్లాడుతూ మేమెంతో మాకంత నినాదంతో విరివిగా సాహిత్య సృష్టి జరగాలన్నారు. బోధించడం, సమీకరించటం ద్వారా ఉద్యమాన్ని ముందుకు తీసుకుపోవాలన్నారు. చట్టసభల్లో బీసీ మహిళలను రిజర్వేషన్లు ఇవ్వాలని తెలియజేశారు.:- రాపోలు సుదర్శన్ అభ్యుదయ రచయితల సంఘం రాష్ట్ర కార్యదర్శి రాపోలు సుదర్శన్ మాట్లాడుతూ కర్పూరీ ఠాకూర్ సామాజిక వర్గానికి చెందిన మంగళి కులం నుంచి రెండు తెలుగు రాష్ట్రాల్లో ఇప్పటివరకూ ఒక ఎమ్మెల్సీ కానీ ఒక ఎమ్మెల్యే కాని చట్టసభల్లోకి రాకపోవడం విచారకరం అన్నారు. ఎంబీసీలంతా ఏకంకావాలన్నారు. ప్రధాన పార్టీల ఎంబీసీలు సీట్లు సంపాదించి, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు ఎదగాలన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. కటకం నర్సింహారావు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో హైకోర్టు న్యాయవాది జెల్లి సిద్ధయ్య, సాహిత్య విమర్శకుడు హెచ్.రమేష్‌బాబు, తెలంగాణ పబ్లికేషన్స్ అధినేత కోయ చంద్రమోహన్, రచయిత ఎదిరేపల్లి కాషన్న, అడ్వకేట్ అన్నభీమోజు నాగార్జునాచారి, కవులు, రచయితలు బాణాల శ్రీనివాస్, షహబాజ్, రామ్‌దాస్, గంధం బంగారు, జంపాల ప్రవీణ్, గింజల ర్యామ్, విశ్వకర్మల ఆత్మగౌరవ భవనం ట్రస్ట్ వైస్ ఛైర్మన్ మధన్‌మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల చారిటబుల్ ట్రస్టు ఆద్వర్యంలో విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రస్‌లు పంపిణీ

తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (జనవరి 24) : మండల పరిదిలోని చుక్కాపూర్ గ్రామ పంచాయతీ, ప్రభుత్వ ప్రాథమిక, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు తెలంగాణ రాష్ట్ర మిషన్ భగీరత మాజీ వైస్ చైర్మెన్, ఉప్పల చారిటబుల్ ట్రస్టు చైర్మెన్ ఉప్పల వెంకటేష్ తన ట్రస్టు సహకారంతో శనివారం విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రస్‌లు గ్రామ సర్పంచ్ మాకం వీరేశలింగం, ఎఎంసీ మాజీ చైర్మెన్ నాలాపురం శ్రీనివాస్‌రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ లావణ్య శ్రీనివాస్‌రెడ్డి, వార్డు సభ్యులు శివుడు, విష్ణు, మల్లయ్య, శేఖర్, లావణ్య చంద్రకుమార్, కృష్ణ, మల్లయ్య, మల్లారెడ్డి, వెంకటయ్య, యాదయ్య, నరేష్‌రెడ్డి, కరునాకర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మెడికవర్ వైద్యుల వైద్య అద్భుతం

## 6 నెలలో అపెండిక్స్ పగిలినా.. తల్లి, బిడ్డ ప్రాణాలు సురక్షితం..



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: గర్భధారణ సమయంలో తలెత్తే అత్యంత క్లిష్టమైన ప్రాణాపాయ స్థితిని ఎదుర్కోవడంలో మెడికవర్ ఉమెన్, చైల్డ్ హాస్పిటల్స్ వైద్యులు అసాధారణ విజయాన్ని సాధించారు. 27 వారాల గర్భంతో ఉన్న ఒక మహిళకు అపెండిక్స్ పగిలి తీవ్ర ఇన్ఫెక్షన్ సోకినప్పటికీ, అత్యాధునిక శస్త్రచికిత్స ద్వారా తల్లిని, గర్భంలోని శిశువును సురక్షితంగా కాపాడారు.తీవ్రమైన కడుపు నొప్పి, శరీరమంతా పాకిన ఇన్ఫెక్షన్ తో బాధితురాలు ఆసుపత్రిలో చేరారు. ఆమెకు గతంలో రెండుసార్లు గర్భస్రావాలు ఉండటంతో పాటు, రక్తం గడ్డకట్టే సమస్య కూడా ఉంది. పరీక్షల్లో ఆమెకు అపెండిక్స్ పగిలిపోయిందని తేలింది. దీనివల్ల తల్లి ప్రాణానికే కాకుండా, గర్భంలోని బిడ్డకు కూడా తీవ్ర ముప్పు పొంచి ఉంది. సాధారణంగా గర్భం దాల్చిన ఆరో నెలలో ఇలాంటి సమస్య వస్తే ప్రసవం చేయాల్సి ఉంటుంది. 37 వారాల 4 రోజులు గర్భం పూర్తి అయ్యే వరకు ఆమెను నిరంతర నిఘాలో ఉంచారు. చివరగా చేసిన సిజేరియన్ ద్వారా ఆరోగ్యకరమైన శిశువు జన్మించాడు. ప్రస్తుతం తల్లి, బిడ్డ ఇద్దరూ క్షేమంగా ఉన్నారని ఆసుపత్రి యాజమాన్యం వెల్లడించింది. డా. వరలక్ష్మి (కన్సల్టెంట్ గైనకాలజిస్ట్, ప్రసూతి నిపుణులు )మాట్లాడుతూ, గర్భధారణ సమయంలో శస్త్రచికిత్సలు చేయకూడదనే అపోహ చాలామందిలో ఉంటుంది. కానీ ఇలాంటి అత్యవసర సమయాల్లో ఆలస్యం చేస్తే ప్రాణాలకే ముప్పు. ఈ కేసులో తల్లికి ఇప్పటికే రెండు గర్భస్రావాలు జరగడం వల్ల ఈ ప్రెగ్నెన్సీ ఆమెకు ఎంతో ముఖ్యం. సెప్టిక్ షాక్ వల్ల తల్లి, బిడ్డ ఇద్దరూ ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉన్నా, మేము ధైర్యంగా నిర్ణయం తీసుకున్నాము. నేడు తల్లి, బిడ్డ ఆరోగ్యంగా ఉండటం మా అందరికీ ఎంతో సంతృప్తిని ఇస్తోంది.డా. వెంకట పవన్ (కన్సల్టెంట్ ల్యాపరోస్కోపిక్, రోబోటిక్ సర్జన్) మాట్లాడుతూ గర్భిణీలకు ల్యాపరోస్కోపీ (కీ-హోల్ సర్జరీ) చేయడం అనేది అత్యంత నైపుణ్యంతో కూడిన పని. కడుపులో గ్యాస్ నింపేటప్పుడు ఆ పీడనం గర్భాశయంపై పడకుండా,శిశువుకు అందే రక్త ప్రసరణ కు ఆటంకం కలగకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకున్నాము. చాలా సున్నితంగా, కనీస కోతతో సర్జరీని పూర్తి చేసి ఇన్ఫెక్షన్‌ను తొలగించాము. దీనివల్ల గర్భం పదిలంగా ఉండటమే కాకుండా,నెలలు నిండకుండానే ప్రసవం అయ్యే ముప్పు తప్పింది అన్నారు.డా. రవీందర్ రెడ్డి పరిగే నియోనాటాలజిస్ట్, పీడియాట్రిషియన్) మాట్లాడుతూ శిశువు క్షేమంగా పుట్టాలంటే గర్భం పూర్తి కాలం కొనసాగడం చాలా ముఖ్యం. 27వ వారంలో సర్జరీ జరిగిన తర్వాత బిడ్డ ఎదుగుదలను ప్రతి క్షణం పర్యవేక్షించాము. మా టీమ్ వెంటనే స్పందించి సురక్షితమైన డెలివరీని పూర్తి చేసింది. నిపుణులైన వైద్యులు, అత్యాధునిక సదుపాయం ఉండటం వల్లే ఇది సాధ్యమైంది టీంం కు ధన్యవాదాలు తెలిపారు. అత్యంత క్లిష్టమైన హై-రిస్క్ గర్భధారణలు మెడికల్ ఎమర్జెన్సీలను ఎదుర్కోవడం లో మెడికవర్ హాస్పిటల్స్ ఉన్నత ప్రమాణాలను మరోసారి నిరూపించుకుంది.

## ఉద్యోగులకు అవార్డులు అందించిన మై మ్యారేజ్ బ్యూరో



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : సంస్థ కోసం అవిరలంగా కృషి చేస్తున్న ఉద్యోగులకు మై మ్యారేజ్ బ్యూరో ప్రొప్రైటర్ ముకావర్ సునీల్ అవార్డులను అందజేశారు. శనివారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో జరిగిన అవార్డుల ప్రధాన ఉత్సవ కార్యక్రమంలో సామాజిక కార్యకర్తలు రాజశేఖర్ రెడ్డి , లాజర్, అబ్దుల్ కాజా, అబ్దుల్ ఖాదర్ జిలాని లు ముఖ్య అతిథులుగా పాల్గొని ఉద్యోగులకు అవార్డులను అందజేశారు. ఈ సందర్భంగా సంస్థ ప్రొప్రైటర్ మాట్లాడుతూ, యజమానిగా తన ఉద్యోగుల కష్టాన్ని గుర్తించాల్సిన బాధ్యత తనకు ఉన్నదన్నారు. ఉద్యోగులు అంకిత భావంతో తన సంస్థను అభివృద్ధికి పాటుపడుతున్నట్లు తెలిపారు. అటువంటి ఉద్యోగులను గుర్తించాల్సిన బాధ్యత ప్రతి సంస్థ యాజమాన్యానికి ఉంటుందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. తమకు రెండు తెలుగు రాష్ట్రాల్లో శాఖలు ఉన్నట్లుగా తెలిపారు. కుల ,మతాలకు అతీతంగా అన్ని వయసుల వారికి తాము సంబంధాలు చూస్తామని తెలిపారు. యూఎస్ఏ యూకే ఆస్ట్రేలియా సింగపూర్ దేశాలలో ఉంటున్న వారికి సైతం వివాహాలు కుదుర్చుతున్నట్లుగా తెలిపారు. ఆసక్తి ఉన్నవారు 9676 43 1116 నెంబర్ ను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆఫీస్ ఇంచార్జ్ ఓరుగంటి రాజు, మేనేజ్మెంట్ హెడ్ జంగం కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రేరణాత్మక క్యాలెండర్ ఆవిష్కరించిన డాక్టర్ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి హాజరైన పలు రంగాల ప్రముఖులు



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: వినూత్నమైన రీతిలో ఏటా ప్రారంభించినట్లుగానే ప్రముఖ రచయిత కొత్త శ్రీనివాస్ రూపొందించిన ప్రేరణాత్మక సందేశాలతో కూడిన 2026 క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం శనివారం జూబ్లీ రిడ్జ్ హోటల్లో ఆత్మీయభరితంగా జరిగింది. ప్రముఖ ఎన్నారై, కార్డియాలజిస్ట్ డాక్టర్ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మోటివేటివ్ కవితలు, కొటేషన్లతో పాజిటివ్ ఎనర్జీని ఇచ్చేలా క్యాలెండర్ గొప్పగా ఉందని శ్రీనివాస్రెడ్డి కొనియాడారు. ఈ క్యాలెండర్ ప్రజల్లో నిత్యనోత్సాహాన్ని నింపుతుందని, రోజంతా సానుకూల దృక్పథంతో ఉండేలా ప్రేరేపిస్తుందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో పూర్వ ఐఏఎస్ అధికారి వెంకట్రామి రెడ్డి, ప్రముఖ సినీ దర్శకులు ఎ.కోదండరామి రెడ్డి, బి.గోపాల్, తెలంగాణ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ ద్వారకానాథ్ రెడ్డి, పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ చంద్రశేఖర్, పురుషోత్తం అశ్విన్ కుమార్, డెంటల్ సర్జన్ డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ ఆళ్ల సత్యనారాయణ రెడ్డి పాల్గొన్నారు.

## ప్రపంచంలో తొలి నివోలుమ్యాబ్ బయోసిమిలర్ 'టిష్టా'ను భారత్‌లో విడుదల చేసిన జైడస్




ఖైరతాబాద్ మెజార్ న్యూస్ : అంతర్జాతీయంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్న ఆవిష్కరణల ఆధారిత లైఫ్ సైన్సెస్ సంస్థ జైడస్ లైఫ్‌సైన్సెస్ లిమిటెడ్ ప్రపంచంలోనే తొలి నివోలుమ్యాబ్ బయోసిమిలర్‌ను భారత్‌లో 'టిష్టా' బ్రాండ్ పేరుతో విడుదల చేసింది. ఈ ఆవిష్కరణతో అధునాతన బయోలాజిక్స్, ఇమ్యునో-ఆంకాలజీ రంగాల్లో జైడస్ సామర్థ్యం మరింత బలోపేతమైంది. రిఫరెన్స్ ఔషధంతో పోలిస్తే సుమారు నాలుగో వంతు ఖర్చుతోనే ఈ ఇమ్యునోథెరపీ అందుబాటులోకి రావడం విశేషంగా నిలుస్తోంది. టిష్టా 100 మి.గ్రా. మరియు 40 మి.గ్రా. మోతాదుల్లో లభించనుండగా, వాటి ధరలను వరుసగా రూ.28,950 మరియు రూ.13,950గా నిర్ణయించారు. తక్కువ ధరతో పాటు రెండు మోతాదుల లభ్యత వల్ల వైద్యులు రోగి అవసరానికి అనుగుణంగా డోసింగ్‌ను సరిచేసుకునే అవకాశం ఉంటుంది. దీంతో ఔషధ వ్యర్థం తగ్గి, చికిత్స వ్యయం నియంత్రణలో ఉంటుందని జైడస్ తెలిపింది. ఈ బయోసిమిలర్ ద్వారా దేశవ్యాప్తంగా 5 లక్షలకు పైగా క్యాన్సర్ రోగులకు లాభం చేకూరే అవకాశముందని సంస్థ అంచనా వేసింది. ఈ సందర్భంగా జైడస్ లైఫ్‌సైన్సెస్ మేనేజింగ్ డైరెక్టర్ డా. శర్విల్ పి. పటేల్ మాట్లాడుతూ, "ప్రతి క్యాన్సర్ రోగికి సమయానుకూలంగా, అందుబాటులో ఉండే అత్యాధునిక చికిత్స అందించడమే జైడస్ లక్ష్యం. టిష్టా విడుదలతో రోగి కేంద్రిత ఇమ్యునో-ఆంకాలజీ చికిత్సను మరింత విస్తరించగలుగుతున్నాం. అధిక నాణ్యత కలిగిన, చవకైన బయోసిమిలర్ ఇమ్యునోథెరపీల ద్వారా రోగుల ప్రాప్యతను పెంచేందుకు మేము కట్టుబడి ఉన్నాం" అని అన్నారు. క్యాన్సర్ చికిత్సలో స్థిరత్వం, అందుబాటు ధర, విస్తృత చేరువ అత్యంత కీలకమైన అంశాలని జైడస్ పేర్కొంది. అనేక సైకిళ్లపాటు చికిత్స అవసరమయ్యే రోగులకు చెక్‌పాయింట్ ఇన్హిబిటర్ల నిరంతర లభ్యత అవసరమని, చికిత్సలో అంతరాయం ఆరోగ్యంతో పాటు ఆర్థిక భారాన్ని కూడా పెంచుతుందని సంస్థ వివరించింది. భారత్‌లోనే అభివృద్ధి చేసి తయారు చేసిన టిష్టా ద్వారా దీర్ఘకాలికంగా విశ్వసనీయ సరఫరా సాధ్యమవుతుందని, దీని ద్వారా ఆధునిక ఇమ్యునో-ఆంకాలజీ చికిత్స మరింత విస్తృత వర్గాలకు చేరనుందని జైడస్ వెల్లడించింది.

## తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్, జూనియర్ కాలేజ్ అడ్మిషన్ల కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ మైనార్టీ నాయకులు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్ జూనియర్ కాలేజ్ అడ్మిషన్ల కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో స్థానిక బిఆర్ఎస్ మైనార్టీ నాయకులు ఎం.ఏ. ఖదీర్ అహ్మద్ , అశు బాబు, ఇమ్రాన్, మహబూబ్ మౌలిసాహెబ్, షకీల్ భాయ్ తదితరులు పాల్గొన్నారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎం.ఏ. ఖదీర్ అహ్మద్ మాట్లాడుతూ, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని ఉపాధ్యాయులను కోరారు. అలాగే విద్యతో పాటు రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి క్రీడా పోటీల్లో పాల్గొని ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఆయన అభినందించారు. మైనార్టీ విద్యార్థుల భవిష్యత్తుకు ఈ అవకాశాలు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్న ఖదీర్ మైనార్టీ తల్లిదండ్రులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకొని తమ పిల్లలను ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలని సూచించారు.

## వచ్చే దశాబ్ద కాలంలో భారత్‌యూఏఈ మధ్య 27% విమాన ప్రయాణ డిమాండ్ తీరని పక్షంలో భారీ ఆర్థిక నష్టం: తాజా అధ్యయనం

హైదరాబాద్, మేజర్ న్యూస్ : భారత్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ () మధ్య పెరుగుతున్న విమాన ప్రయాణ డిమాండ్‌కు అనుగుణంగా విమాన సర్వీసులు మరియు సీట్ల సామర్థ్యం పెరగకపోతే, వచ్చే పదేళ్లలో సుమారు 27% డిమాండ్ తీరకుండానే మిగిలిపోయే అవకాశం ఉందని ఒక కొత్త అధ్యయనం వెల్లడించింది. ప్రస్తుతం ఉన్న పరిమితుల వల్ల 2026 నుండి 2035 మధ్య కాలంలో సుమారు 5.45 కోట్ల (54.5 మిలియన్ల) ప్రయాణ అభ్యర్థనలు నెరవేరవు. కేవలం అబుదాబిభారత్ కారిడార్‌లోనే 1.32 కోట్ల మందికి ప్రయాణ సౌకర్యం లభించని పరిస్థితి నెలకొనవచ్చు. భారత్‌లో విమాన ప్రయాణం చేయగల ఆదాయం ఉన్న కుటుంబాల సంఖ్య 2010లో 24% ఉండగా, 2024 నాటికి అది 40 శాతానికి పెరిగింది. దీనివల్ల ప్రతి ఏటా ప్రయాణ డిమాండ్ 7.2% చొప్పున పెరుగుతోంది. విమాన సర్వీసులపై ఉన్న ఆంక్షలను సడలిస్తే, ఈ కారిడార్ ద్వారా వచ్చే ఆదాయం 3% నుండి 7% వరకు పెరిగే అవకాశం ఉంది. ఉదాహరణకు, అబుదాబి-భారత్ మధ్య సీట్ల సామర్థ్యాన్ని రెట్టింపు చేస్తే, వచ్చే ఐదేళ్లలో అదనంగా 7.2 బిలియన్ల జీడీపీ వృద్ధి చెందడమే కాకుండా, ప్రతి ఏటా సగటున 1.7 లక్షల ఉద్యోగాలకు ఊతం లభిస్తుంది. విమానాల సంఖ్య పెరగకపోతే డిమాండ్ పెరిగి విమాన ప్రయాణ ధరలు ఆకాశాన్ని తాకుతాయి. అదే సర్వీసులు పెరిగితే పోటీ ఏర్పడి ప్రయాణికులకు తక్కువ ధరకే టికెట్లు లభిస్తాయి.టూరిజం ఎకనామిక్స్ కన్సల్టింగ్ డైరెక్టర్ మ్యాథ్యూ దాస్ మాట్లాడుతూ.. పెరుగుతున్న ఆదాయాలు, అంతర్జాతీయ వాణిజ్యం, పర్యాటకం వల్ల భారత్-యూఏఈ ప్రయాణ డిమాండ్ వేగంగా పెరుగుతోంది. ప్రస్తుతం ఉన్న షెడ్యూల్‌ల ప్రకారం 2026 నాటికే విమాన సీట్ల సామర్థ్యం పూర్తిగా నిండిపోయే అవకాశం ఉంది అని పేర్కొన్నారు. అంతర్జాతీయ విమాన ప్రయాణ వృద్ధి ద్వారా లభించే ఆర్థిక ప్రయోజనాలను భారత్ పూర్తిగా అందుకోవాలంటే, విమానయాన విధానాల్లో మార్పులు మరియు మెరుగైన కనెక్టివిటీ అత్యంత కీలకం అని ఈ నివేదిక స్పష్టం చేస్తోంది.

# ఆసిఫ్‌నగర్ బాలికల పాఠశాల-1లో అడ్మిషన్స్ లాంచింగ్ ప్రొగ్రామ్ పోస్టర్ ఆవిష్కరణ














సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః తెలంగాణ మైనార్టీ గురుకుల విద్యా సంస్థలు ఆసిఫ్‌నగర్ బాలికల పాఠశాల -1 లో శుక్రవారం పాఠశాల ప్రిన్సిపాల్ వాజీదా ఆధ్వర్యంలో అడ్మిషన్స్ లాంచింగ్ ప్రోగ్రామ్ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎన్‌జివో ఆయేషా,కార్పొరేటర్ జావీద్,ముఫ్తీ,సుల్తాన్ సేఠ్,ముబారక్‌లు పాల్గొని పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒక్క రూపాయి ఖర్చు లేకుండా అన్ని సౌకర్యాలతో ప్రశాంతమైన వాతావరణంలో,తల్లిదండ్రులను మరిపించే ఉపాధ్యాయుల ప్రేమ,ఆదరణల మధ్య విద్యార్థులు స్వేచ్ఛగా చదువుకుని తమ భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని వారు కోరారు. అందుకు తల్లిదండ్రుల ప్రొత్సాహం ఎంతో అవసరమని,ఈ అవకాశాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. పాఠశాల ప్రిన్సిపాల్ ప్రసంగిస్తూ పేదలకు సైతం ఉత్తమ విద్యను అందించాలనే లక్ష్యంతో కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా అత్యున్నత సౌకర్యాలతో అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యా సంస్థలను నిర్వహిస్తూ గత ఆరు సంవత్సరాలనుంచి వరుసగా 100శాతం ఉత్తీర్ణతను సాధించిన ఘనత ఈ పాఠశాలకే దక్కుతుందన్నారు. చదువుతోపాటు క్రీడల్లోకూడా తమ పాఠశాల విద్యార్థులు జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో వివిధ పోటీల్లో పాల్గొని ఆనేక పతకాలను సాధించి పాఠశాల గౌరవాన్ని ఇనుమడింప చేశారని ఆమె చెప్పారు. ఈ కార్యక్రమానకి విచ్చేసిన తల్లిదండ్రులకు,ముఖ్య అతిథులకు ,పెద్దలకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు ఆమె చెప్పారు.

# నాంపల్లి స్టేషన్ రోడ్డులోని ఫర్నిచర్ మాల్‌లో జరిగిన అగ్ని ప్రమాద స్థలాన్ని సందర్శించిన రాష్ట్ర మంత్రి మహ్మద్ అజహరుద్దీన్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః నాంపల్లి స్టేషన్ రోడ్డులోగల ఓ ఫర్నిచర్ మాల్‌లో శనివారం చోటుచేసుకున్న ఘోర అగ్ని ప్రమాద సంఘటన స్థలాన్ని రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి మహ్మద్ అజహరుద్దీన్,రాజ్యసభ సభ్యులు అనిల్‌కుమార్ యాదవ్‌లుకల్సి సంఘటన స్థలానికి చేరుకుని,అగ్ని ప్రమాద ఘటన గురించి స్థానిక వ్యాపారులనుంచి,అగ్నిమాపక అధికారులనుంచి పూర్తి వివరాలను అడిగితెలుసుకున్నారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులనుకల్సి వారిని ఓదార్చారు.

# టూ వీలర్స్ మెకానిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో.. క్యాలెండర్? ఆవిష్కరణ



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: హైదరాబాద్, మేడ్చల్--మల్కాజిగిరి, రంగారెడ్డి జిల్లాల టూ వీలర్స్ మెకానిక్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో రూపొందించిన నూతన క్యాలెం డర్?ను శనివారం మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, సమాజానికి కీలక సేవలందిస్తున్న మెకానిక్ లు ఆర్థికంగా మరింత బలోపేతం కావాలనే ఉద్దేశ్యంతో ఎంఎస?ంఈ ద్వారా రుణాలు అందించే విషయంలో తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మారుతున్న సాంకేతిక పరిజ్ఞా నానికి అనుగుణంగా మెకానిక్ లు తమ నైపుణ్యాలను మెరుగుపర్చుకుని పురోగతి సాధించాలని ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి ఆకాం క్షించారు. ఈ కార్యక్రమంలో టూ వీలర్స్ మెకా నిక్ అసోసియేషన్ అధ్యక్షులు అశోక్ కుమా ర్, ఉపాధ్యక్షులు జగన్ గౌడ్, ప్రధాన కార్య దర్శి నరేందర్ యాదవ్, జాయింట్ సెక్రటరీ శ్రీని వాస్, ట్రెజరర్ మహిపాల్ రెడ్డి, సభ్యులు కాజా, మహేందర్ చారి, బాలకృష్ణ, వెంకట్, రాము, సయ్యద్ షాదుల్లా, లింగం, విష్ణువ ర్ధన్ రెడ్డి, సుధాకర్ గౌడ్, ఉమా మహేశ్వర్, మల్లేష్, నగేష్, రాజేందర్, ప్రసాద్, కుమార్ యాదవ్, వెంకటేష్ యాదవ్, గౌతమ్, సత్య నారాయణ, కృష్ణారెడ్డి, శ్రీనివాస్, రుషి, ఖదీర్, పరమేష్, ప్రతాప్, రాజు, ఫరీద్, తుకారాం, హరిచారి, మహేష్, రవీందర్ గౌడ్, గోపాల్ మహేష్, ప్రేమ్ లక్ష్మీనారాయణ, అరవింద్ రెడ్డి, ప్రవీణ్ కుమార్, రమేష్ రావు, శివ, నర్సింగ్ రావు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్‌లో ఏర్పాట్లు-రిహార్సల్స్‌ను పరిశీలించిన జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః జనవరి,26 రిపబ్లిక్ డేను పురస్కరించుకుని,సికింద్రాబాద్‌లోని పరెడ్ గ్రౌండ్‌లో చేపడుతున్న ప్రత్యేక ఏర్పాట్లను,రిహార్సల్‌ను శనివారం హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి ప్రత్యేకంగా సికింద్రాబాద్ డివిజన్ ఆర్డీవో పి. సాయిరాం,సికింద్రాబాద్ మండల తహసిల్దార్ పాండు నాయక్‌లతోకల్సి ఏర్పాట్లను పరిశీలించారు.

# షాద్‌నగర్‌లో కాంగ్రెస్ భారీ ర్యాలీ

## అడుగడుగునా జన నీరాజనం










షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (జనవరి 24) : కాంగ్రెస్ ప్రభుత్వం రెండు సంవత్సరాల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆద్వర్యంలో షాద్‌నగర్ పట్టణంలో శనివారం భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో నియోజకవర్గంలోని పలు గ్రామాల నుండి అధిక సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేశారు. ముందుగా స్థానిక చౌడమ్మ గుట్ట ఆలయంలో మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి, సీనియర్ నాయకులు కాశీనాథ్ రెడ్డి, శ్యాంసుందర్ రెడ్డితో కలసి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అక్కడి నుండి కార్యకర్తలతో కలసి పట్టణ ముఖ్య కూడలి మీదుగా రైల్వే స్టేషన్, పటేల్ రోడ్ వీదుల గుండా ఫరూఖ్‌నగర్ ఇలా 28 వార్డులలో భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ నిర్వహించే సమయంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డిలు ప్రజలతో , చిరు వ్యాపారులతో మమైకమైన దృశ్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

# ధర్మరక్షణ సభకు తరలి వెళ్లిన బిజెపి నేతలు

### దేశం కోసం ధర్మం కోసం కృషి చేస్తున్న బిజెపి

### రంగారెడ్డి జిల్లా బిజెపి అర్బన్ ఉపాధ్యక్షురాలు చెన్నమనేని స్రవంతి



హైదరాబాద్, మేజర్ న్యూస్: భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో బాలాపూర్ లో నిర్వహించిన జాగో భాగ్యనగర్ ధర్మరక్షణ సభ బిజెపి నేతలు తరలి వెళ్లారు. రంగారెడ్డి జిల్లా బిజెపి అర్బన్ ఉపాధ్యక్షురాలు చెన్నమనేని స్రవంతి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున మహిళలు కార్యకర్తలు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశం కోసం, ధర్మం కోసం ఆవిర్భవించిన భారతీయ జనతా పార్టీ దేశంలో హిందుత్వవాదాన్ని పెంపొందించేందుకు కృషి చేస్తుందని అన్నారు. నమ్మిన సిద్ధాంతాన్ని కట్టుబడి భారతీయ జనతా పార్టీ పనిచేస్తుందని అన్నారు. నిరంతరంగా ధర్మ పరిరక్షణకు పాటుపడుతున్న బిజెపికి ఆకర్షితులై ఎంతోమంది భారతీయ జనతా పార్టీలో చేరుతున్నారు అని అన్నారు. ఏ స్త్రీ అయితే ధర్మాన్ని పాటిస్తుందో వారి ఇంట సుభిక్షమైన వాతావరణము ఉంటుందన్నారు. మహిళలు మరింతమంది బిజెపిలో చేరితే వారు అనుకున్న ఫలితాలు సాధిస్తారన్నారు.

## గచ్చిబౌలి ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో....

# మజీద్ బండలో జాతీయ రోడ్ సేఫ్టీ --2026 అవగాహన









గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : కొండాపూర్,మేజర్ న్యూస్ : గచ్చిబౌలి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో జాతీయ రోడ్ సేఫ్టీ మంత్--2026 అవగాహన కార్యక్రమం మజీద్ బండ కమిటీ హాల్?లో నిర్వహించారు. ట్రాఫిక్ పోలీస్ ఎస్?ఐ సి. వెంకటేష్ నేతృత్వంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో గచ్చిబౌలి ట్రాఫిక్ సీఐ జి. సురేష్ ప్రధాన అతిథిగా పాల్గొన్నారు. బీఆర్?ఎస్ రాష్ట్ర నాయకులు మారబోయిన రవి యాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.సీఐ జి. సురేష్ మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించాలి.ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి.కారులో సీట్?బెల్ట్ తప్పనిసరిగా ఉపయోగించాలి.మద్యం సేవించి వాహనం నడపరాదు.వేగం తగ్గించి జాగ్రత్తగా డ్రైవింగ్ చేయాలి.కార్యక్రమంలో రాము, వకీటి శంకర్, సురేష్, మల్లేష్ యాదవ్, రఫీక్, కృష్ణ యాదవ్, మాజిద్, సంతోష్, శ్రీకాంత్ యాదవ్, శ్రీశైలం యాదవ్, గణేష్, నరసింహ, సునీల్ యాదవ్, నవీన్ యాదవ్ తదితర స్థానికులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో 'చిన్మయ ఎక్స్‌పీరియన్స్' ప్రారంభం




ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : చిన్మయ మిషన్ స్థాపనకు 75 సంవత్సరాలు పూర్తైన సందర్భంగా నిర్వహిస్తున్న అమృత మహోత్సవ్ వేడుకలలో భాగంగా, చిన్మయ మిషన్ గ్రేటర్ హైదరాబాద్ ఎన్?టీఆర్ స్టేడియంలో 'చిన్మయ ఎక్స్?పీరియన్స్' అనే అత్యాధునిక ఆధ్యాత్మిక అనుభూతి కేంద్రాన్ని ప్రారంభించింది. ఏఐ , ఏఆర్ , వీఆర్ సాంకేతికతలతో రూపొందించిన ఈ కేంద్రం, ప్రాచీన వేదాంత జ్ఞానాన్ని ఆధునిక సాంకేతికతతో మేళవిస్తూ సందర్శకులకు ప్రత్యేక అనుభూతిని అందిస్తోంది.ఈ కార్యక్రమానికి చిన్మయ మిషన్ గ్లోబల్ హెడ్ పూజ్య స్వామి స్వరూపానంద జీ, స్వామి బోధమయానంద జీ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సంప్రదాయ మంత్రోచ్చారణలు, పూర్ణకుంభంతో కార్యక్రమం ప్రారంభమై, అనంతరం చిన్మయ వాణి బుక్ స్టోర్, చిన్మయ ఉపహార్ మెర్చండైజ్ స్టాల్, అలాగే చిన్మయ మిషన్ సామాజిక సేవా కార్యక్రమాలను ప్రతిబింబించే స్టాళ్లను ప్రారంభించారు. అతిథులు స్టాళ్లను సందర్శించి, ఇంటరాక్టివ్ డిజిటల్ ప్రదర్శనలను ఆస్వాదించారు.ప్రధాన ఆకర్షణగా నిలిచిన ఏఆర్--వీఆర్ అనుభూతి స్టాల్?లో పూజ్య గురుదేవ్ స్వామి చిన్మయానందుల జీవితం, బోధనలు, అలాగే చిన్మయ మిషన్ 75 సంవత్సరాల ప్రయాణ కాలరేఖను సాంకేతిక రూపంలో ప్రదర్శించారు. ఈ స్టాల్ ద్వారా ఆధ్యాత్మిక విద్యను ఆధునిక తరానికి చేరువ చేయాలనే లక్ష్యాన్ని చిన్మయ మిషన్ స్పష్టంగా చాటింది. రెండు రోజుల పాటు జరిగే ఈ వేడుకల్లో మొత్తం నాలుగు ముఖ్య స్టాళ్లు ప్రజలకు అందుబాటులో ఉంటాయి. మీడియాను ఉద్దేశించి మాట్లాడిన పూజ్య స్వామి స్వరూపానంద జీ, వేదాంత ఆధారిత ఆధ్యాత్మిక విద్య ద్వారా సమాజ పరివర్తనకు చిన్మయ మిషన్ చేస్తున్న కృషిని వివరించారు. స్వామి బోధమయానంద జీ విలువల ఆధారిత విద్య, నిస్వార్థ సేవల ప్రాధాన్యతను పేర్కొన్నారు. అమృత మహోత్సవ్?లో భాగంగా జనవరి 25న తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క గారి సాన్నిధ్యంలో మెగా భగవద్గీతా పారాయణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. జనవరి 24, 25 తేదీల్లో కొనసాగనున్న ఈ వేడుకలు చిన్మయ మిషన్ శాశ్వత ఆధ్యాత్మిక వారసత్వాన్ని మరోసారి ప్రతిబింబించనున్నాయి.

## రేపటి మన పిల్ల భవిష్యత్తు కోసం నేడే మేల్కొందాం

### బిఎన్‌రెడ్డినగర్ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః బంగ్లాదేశ్ – రోహింగ్య అక్రమ చొరబాటుదారులను అరెస్టు చేసి తిప్పి పంపించడం ద్వారా రేపటి మన పిల్లల భవిష్యత్తు కోసం మన సమాజం మేల్కోవాల్సిన అవసరం ఉందని బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి అన్నారు. సమాజంలో ఐక్యత, శాంతి, ధర్మ పరిరక్షణ అవగాహన అంశాలపై చర్చించేందుకు గణేష్ సేన సహకారంతో భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాగో భాగ్యనగర్ – చలో బాలాపూర్ ధర్మ రక్షణ సభ కార్యక్రమానికి బిఎన్‌రెడ్డినగర్ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి ఆధ్వర్యంలో బిజెపి నాయకులు, కాలనీల వాసులు భారీగా తరలి వెళ్లారు. మొదట ఎన్జీవోస్‌కాలనీలోని శ్రీ గణేష్ దేవాలయంలో వారు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి డివిజన్ అధ్యక్షులు విష్ణువర్ధన్‌రావు, కాలనీల వాసులు పాల్గొన్నారు.

## జాతీయ రోడ్డు భద్రత మహోత్సవాలు



హయత్ నగర్, మేజర్ న్యూస్: జాతీయ రోడ్డు భద్రత మాసరోత్సవాల్లో భాగంగా ఆర్టిసి హైదరాబాద్ రీజియన్స్ స్థాయిలో ముషీరాబాద్ డిపోలో శనివారం ఉత్తమ ప్రతిభ కనబరిచిన డ్రైవర్లను సన్మానించారు. ఇందులో భాగంగా హయత్నగర్ డిపో 1 కు చెందిన రామ్మోహన్, వెంకటేశ్వర్లు, లింగారెడ్డి, హయత్ నగర్ డిపో 2 కు చెందిన వై జనార్దన్ రెడ్డి, శేఖర్ రెడ్డి, రామ్ రెడ్డికి నగదు పురస్కారంతో పాటు అభినందన పత్రం అందజేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో రీజనల్ మేనేజర్ సుధా పరిమళ, డిపో రీజినల్ మేనేజర్ బాబు నాయక్, శంకర్, డిపో మేనేజర్ విజయ్, శ్రీనివాసరావు, సహాయ మేనేజర్లు సరస్వతి, సురేందర్, సూపరింటెండెంట్ భారతి మల్లేష్, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## విరసం 30వ మహాసభలు ప్రారంభం!!



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః విప్లవ రచయితల సంఘం 2రోజులు జరిగే 30వ మహాసభలు బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో ప్రారంభమయ్యాయి. భావజాల సాంస్కృతిక రంగాల్లో వర్గపోరాటం–అనే అంశంపై ఈ సభలు జరుగుతున్నాయి. ప్రారంభసమావేశంలో తమిళ కవయిత్రి సుకీర్తారాణి,అరసవిల్లి కృష్ణ, ప్రజాగాయని విమలక్క, రివేరా(కార్యదర్శి), సీనియర్‌నేత సీఎస్ఆర్ ప్రసాద్ పాల్గొన్నారు. చుక్కపొడుపు నవల– రచన నల్లూరి రుక్మిణి పుస్తకావిష్కరణ జరిగింది.మోదుగుపూల సవ్వడి –చందు పాటలు పుస్తకావిష్కరణ జరిగింది.కళావతి ,ఉదయకిరణ్ ఈ పుస్తకావిష్కరణలో పాల్గొన్నారు.సమాజ పరివర్తనా క్రమంలో నక్సల్బరీ పంథా–ప్రయోగాలు–విజయాలు అంశంపై సదస్సు జరిగింది. అజిత్(కేరళ), సీఎస్ఆర్ ప్రసాద్ సదస్సును నిర్వహించారు. ఈ దేశానికి ఊపిరి ఆడటం లేదు–అనే అంశంపై జరిగిన సమావేశంలో వరలక్ష్మి, వలార్మతి(తమిళనాడు),సీమా ఆజాద్(యూపి) ,హేమంత్(ఒడిశా),కవయిత్రి మెర్సీ మార్గరేట్ ఈ సమావేశంలో పాల్గొన్నారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. 'నీ పేరు అమరం..నీ వృత్తి సమరం..నీ వూరే విశ్వం..నీ స్ఫూర్తే అజారమరం' అని ప్రజాగాయని అరుణోదయ విమలక్క పాడిన పాట స్ఫూర్తివంతంగా సాగింది!

## ఫిబ్రవరి 14, 15 తేదీలలో.. 'డీడీఏ గ్రీన్ ఎక్స్‌పో 2026'

హైదరాబాద్, మేజర్ న్యూస్: యమునా నదీ తీర ప్రాంతాల పునరుజ్జీవనంలో సాధించిన విజయాల స్ఫూర్తితో ఢిల్లీ అభివృద్ధి సంస్థ (డీడీఏ) మొదటిసారి 'డీడీఏ గ్రీన్ ఎక్స్?పో 2026' నిర్వహించేందుకు సిద్ధమైంది. న్యూఢిల్లీలోని బాన్సేరా పార్క్ వేదికగా ఫిబ్రవరి 14, 15 తేదీల్లో జరగనున్న ఈ జాతీయ స్థాయి ప్రదర్శనను ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్, డీడీఏ ఛైర్మన్ వినయ్ కుమార్ సక్సేనా పర్యవేక్షిస్తున్నారు. వాతావరణ మార్పులను తట్టుకునే సుస్థిర పట్టణ నమూనాలు, గ్రీన్ ఇన్?ఫ్రాస్ట్రక్చర్, ప్రకృతి ఆధారిత పరిష్కారాలపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా ఈ ఎక్స్?పో సాగనుంది. అంతర్జాతీయ నిపుణులు, విధాన రూపకర్తలు, పర్యావరణ వేత్తలను ఒకే వేదికపైకి తెస్తుంది. భవిష్యత్తు తరాల కోసం పచ్చని నగరాల రూపకల్పనకు ఈ సదస్సు దిశానిర్దేశం చేయనుంది. అసిత, బాన్సేరా, వాసుదేవ్ ఘాట్, యమునా వటిక వంటి ప్రదేశాల అభివృద్ధి ద్వారా వరద మైదానాలకు పునరుజ్జీవం కల్పించడమే కాకుండా ఢిల్లీ ప్రజలను యమునా నదికి మరింత దగ్గర చేయడంలో సాధించిన ఫలితాల ఆధారంగా ఈ ఎక్స్?పో నిర్వహిస్తున్నారు. సుస్థిరత, గ్రీన్ టెక్నాలజీలను ప్రోత్సహిస్తూ స్థానిక వృక్షాల ఆధార ల్యాండ్?స్కేపింగ్, నీరు, వ్యర్థాల పట్ల ప్రణాళికలు, ప్రకృతి ఆధారిత పరిష్కారాలను భాగం చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు.

## కుక్కల దాడిలో గాయపడిన నెమలి



కాపాడి అటవీ శాఖ అధికారులు నెమలిని అప్పగించిన గచ్చిబౌలి పోలీసులు

గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : కుక్కల దాడిలో నెమలి గాయపడిన ఘటన గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఈ నెల 23 న సుమారు రాత్రి 8 గంటల సమయంలో కుక్కల దాడిలో గాయపడిన నెమలిని గమనించిన ఐడిబిఐ బ్యాంక్ మేనేజర్ జి. అశ్రిత వెంటనే గచ్చిబౌలి పోలీసులకు ఫిర్యాదు చేసింది.దీంతో వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు రికార్డులో నమోదు చేసి జిహెచ?ంసీ అధికారులకు సమాచారం ఇచ్చారు. వెంటనే అధికారులు నెమలికి వైద్య చికిత్స నిమిత్తం అటవీ శాఖ అధికారులకు అప్పగించారు.దీంతో సకాలంలో గచ్చిబౌలి పోలీసులు స్పందించిన తీరు ప్రశంసనీయమని అధికారులు పేర్కొన్నారు.

# విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేయడం అభినందనీయం

## రంగారెడ్డి జిల్లా అర్బన్ బిజెపి ఉపాధ్యక్షురాలు చెన్నమనేని స్రవంతి




కూకట్ పల్లి మేజర్ న్యూస్: విద్యార్థులకు ఉచితంగా స్టడీ మెటీరియల్ పంపిణీ చేయడం అభినందనీయమని రంగారెడ్డి జిల్లా అర్బన్ బిజెపి ఉపాధ్యక్షురాలు చెన్నమనేని స్రవంతి అన్నారు. సందయ్య మెమోరియల్ ట్రస్ట్ అండ్ ఆర్కే వై ఫౌండేషన్ ఆధ్వర్యంలో శంషి గూడ, ఎల్లమ్మ బండ జెడ్పిహెచ్ ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదివే విద్యార్థిని, విద్యార్థులకు ఉచితంగా ఆలే ఇన్ వన్ స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించాలి, అన్ని రంగాల్లో రాణించి అత్యున్నత స్థాయిలో నిలవాలన్నారు. ప్రతి ఒక్కరికి విద్య చాలా అవసరం, పేద విద్యార్థులకు సహాయం చేయడానికి మా ట్రస్ట్ ఎల్లప్పుడూ ముందంజ లో ఉంటుంది. బీజేపీ శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి, ట్రస్ట్ సెక్రటరీ, ఫౌండేషన్ చైర్మన్ రవికుమార్ యాదవ్ పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. పేద విద్యార్థులు బాగా చదువుకోవాలని లక్ష్యంతో గత కొన్ని సంవత్సరాలుగా సందయ్య మెమోరియల్ ట్రస్ట్ ఆర్.కే.వై ఫౌండేషన్ ఆధ్వర్యంలో శేర్లింగంపల్లి నియోజకవర్గం లోని ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే పదవ తరగతి విద్యార్థినీ, విద్యార్థులకు నిపుణులైన ఉపాధ్యాయుల సలహాలు సూచనలతో ప్రత్యేకంగా తయారు చేయించిన ఆల్ ఇన్ వన్ స్టడీ మెటీరియల్ ను ఉచితంగా శంషి గూడ, ఎల్లమ్మ బండ జడ్.పి.హెచ్ పాఠశాలలో దాదాపు 270 మంది విద్యార్థిని , విద్యార్థులకు అందజేసిన బీజేపీ శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే,ఇంఛార్జి, ట్రస్ట్ సెక్రటరీ, ఫౌండేషన్ చైర్మన్ రవికుమార్ యాదవ్, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా తండ్రి మాజీ శాసన సభ్యులు బిక్షపతి యాదవ్ విద్యారంగంలో ప్రతి ఏటా ప్రభుత్వ పాఠశాలలో ఏదో ఒక కార్యక్రమం తీసుకొని విద్యార్థుల భవిష్యత్తు బాగుండాలని, వారు ఉన్నత చదువులు చదువుకుని సమాజానికి, వారి యొక్క కుటుంబానికి మంచి పేరు తీసుకొస్తారనే సదుద్దేశంతో ఎప్పుడూ ఆలోచిస్తూనే ఉంటారని, ఆయన వారసుడిగా కొన్ని సంవత్సరాల నుండి నేను ఉచితంగా పదవ తరగతి చదువుకునే విద్యార్థిని విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందించడం జరుగుతుందని, ఈ స్టడీ మెటీరియల్ అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే రానున్న పరీక్షలను దృష్టిలో ఉంచుకొని ప్రత్యేకంగా తయారు చేయించామని, విద్యార్థులు బాగా సద్వినియోగపరచుకుని 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని కోరారు, చదువుకోవడమే కాకుండా ఆటలు, ఇతర కల్చరల్ యాక్టివిటీస్ లలో కూడా పాల్గొనాలని, అలాగే మంచి ఆహారం తీసుకుంటూ ఆరోగ్యంగా ఉండాలన్నారు, ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థిని



విద్యార్థులు మంచి ప్రతిభ కనబరిచి ఆర్థికంగా వెనుకబడిన వారికి కూడా పై చదువుల కోసం మా ట్రస్టు ద్వారా ఆర్థిక సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు, అలాగే విద్యార్థులకు సర్టిఫికెట్స్ దాచుకోవడానికి ఫైల్స్ కావాలని ప్రధానోపాధ్యాయులు కోరగా తప్పకుండా ప్రత్యేకంగా తయారుచేయించి అందజేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రామరాజు, కేశవరావు, నర్సింగ్ యాదవ్, రంగారెడ్డి అర్బన్ డిస్టిక్ వైస్ ప్రెసిడెంట్ చెన్నమనేని స్రవంతి, మణి భూషణ్, నరసింహ చారి, వెంకటస్వామి రెడ్డి, నర్సింగ్ రావు, గోపాల్ రావు, ఆంజనేయులు, విష్ణువర్ధన్ రెడ్డి, రాజు, ఎస్. కె చాంద్, సురేష్, మొదలగు వారు పాల్గొన్నారు.

# నాగారం శిల్ప కాలనీ అసోసియేషన్ నూతన సంవత్సర క్యాలండర్‌ను ఆవిష్కరించిన కౌన్సిలర్ అనంత్‌రెడ్డి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః నాగారంలోని శిల్ప కాలనీ అసోసియేషన్ తరపున రూపొందించిన నూతన సంవత్సర క్యాలండర్‌ను శనివారం స్థానిక కౌన్సిలర్ అనంత్‌రెడ్డి కాలనీకి విచ్చేసి లాంఛనంగా నూతన సంవత్సర క్యాలండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ అనంత్‌రెడ్డి మాట్లాడుతూ శిల్ప కాలనీ అసోసియేషన్‌వారు తమ కాలనీని ఎంతో చక్కగా,ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకుని,ఐకమత్యంతోకల్పి కాలనీ అభివృద్ధికి పాటుపడడమేగాక, కాలనీలో నెలకున్న సమస్యలను సత్వరమే తన దృష్టికి తీసుకువచ్చి, కాలనీ సమస్యలను పరిష్కరించుకోవడంలో అసోసియేషన్‌వారు ఎప్పటికి ముందుంటారన్నారు. నూతన సంవత్సర క్యాలండర్‌వల్ల కాలనీవాసుల్లో మరింత ఐకమత్యం,ప్రేమాభిమానాలు పెంపొందించేందుకు ఎంతో దోహదం చేస్తుందన్నారు. ఈ సందర్భంగా కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు రాంరెడ్డి,ఉపాధ్యక్షులు నర్సింహారెడ్డి,మురళీ,ప్రధాన కార్యదర్శి విల్సన్,కోశాధికారి విజయ్‌కుమార్,జాయింట్ సెక్రటరి సురేష్, కల్చరల్ సెక్రటరి వెంకటరమణరెడ్డిలు ప్రత్యేకంగా కౌన్సిలర్ అనంత్‌రెడ్డిని శాలువాకప్పి,ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు సందీప్,రాజేందర్,నాగేశ్వర్,శ్రీనివాస్‌తోపాటు కాలనీ సభ్యులు పాల్గొన్నారు.

# జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి





సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా శనివారం ముషీరాబాద్ బస్ డిపోలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మహాలక్ష్మి ఉచిత బస్ పథకం విజయవంతంగా కొనసాగుతుందని ఆమె చెప్పారు. రోడ్డు ప్రమాదాలను నివారించి,ప్రజల్లో రోడ్డు భద్రతపై అవగాహనను పెంపొందించాలనే ఉద్దేశ్యంతోనే జనవరి 1వ తేదినుంచి జనవరి,31వ తేదివరకు నిర్వహించే రోడ్డు భద్రత మాసోత్సవాలను ఘనంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. రోడ్డు ప్రమాదాలు నివారించాలంటే ప్రతి పౌరుడు రోడ్డు భద్రతా నియమాలను కచ్చితంగా పాటించాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. వాహనాలు నడపుతున్నప్పుడు హెల్మెట్,సీట్ బెల్ట్‌ను తప్పనిసరిగ్గా ధరించడం,మద్యం సేవించి వాహనం నడపకూడదని,అతి వేగాన్ని నివారించడం,ట్రాఫిక్ సిగ్నల్స్‌లను గౌరవించడంవంటి జాగ్రత్తలు పాటిస్తే రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చన్నారు. ఆర్టీసి ప్రయాణం ఎంతో సురక్షితమని ప్రతి ఒక్కరు ప్రమాదాల నివారణపై అవగాహన కలిగి ఉండాలని, ప్రభుత్వం, రవాణా శాఖలో ఎన్నో మార్పులు తెచ్చిందని, రోడ్ సేఫ్టీపై ఆర్టీసి డ్రైవర్లు,సిబ్బందికి ప్రత్యేక శిక్షణకూడా ఇవ్వడం జరుగుతుందన్నారు. ఆర్టీసి ఈ.డి. ఎం. రాజశేఖర్ ప్రసంగిస్తూ ఆర్టీసి డ్రైవర్లకు వాహనం నడపడం ప్రతి రోజు ఒక పరీక్షలాంటిదని, ఐనప్పటికి ప్రయాణికులను సురక్షితంగా గమ్య స్థానానికి చేర్చి,ప్రయాణికుల భద్రతే టి.జి.ఆర్.టి.సి. లక్ష్యమన్నారు. రీజినల్ మేనేజర్ సుధా పరిమళ ప్రసంగిస్తూ ప్రయాణికుల భద్రతే ధ్యేయంగా నడస్తున్న హైదరాబాద్ రీజియన్‌లో ప్రతి సోమవారంం భద్రత సోమవారం రోడ్డు సేఫ్ మండే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు,ఇందులో పి.పర్సెప్షన్ ఇంటెలెక్షన ఏమోషన్,ఓలిషన్ ను నిర్వహించడం జరుగుతుందని,అందరితో ప్రతిజ్ఞ చేయించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ జోన్ జాయింట్ ట్రాన్స్‌పోర్ట్ కమీషనర్ సి. రమేష్,గ్రేటర్ హైదరాబాద్ ఈ.డి. ఎం. రాజశేఖర్, హైదరాబాద్ రీజినల్ మేనేజర్ సుధా పరిమళతోపాటు ఇతర ఆర్టీసి అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ గూటికి ముద్దగౌని సుమన్‌గౌడ్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃఎల్బీనగర్ నియోజకవర్గం పరిధిలోని సాహెబ్‌నగర్ గ్రామం మాజీ ఉప సర్పంచ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు స్వర్గీయ ముద్దగౌని బాబయ్యగౌడ్ కుమారుడు, సీనియర్ నాయకుడు ముద్దగౌని సుమన్‌గౌడ్ శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. మారుతున్న సామాజిక, రాజకీయ పరిస్థితులకు అనుగుణంగా ప్రజా సంక్షేమం కోసం, కాలనీల అభివృద్ధి, కాలనీల వాసుల సమస్యల పరిష్కారం కాంగ్రెస్ పార్టీ ద్వారానే చేకూరుతుందని, ముఖ్యంగా ఎల్బీనగర్ నియోజకవర్గంలో మాజీ ఎంపి, టి పిసిసి క్యాంపెయిన్ కమిటి చైర్మన్ మదు యాస్కి గౌడ్ ద్వారా కాలనీలను అభివృద్ధి చేయాలన్న సంకల్పంతో కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు ఆయన తెలిపారు. మా తండ్రి సాహెబ్‌నగర్ గ్రామ మాజీ ఉప సర్పంచ్ బాబయ్యగౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకుడిగా ప్రజల మన్ననలు పొందారని వారి స్ఫూర్తితో గత కొన్ని సంవత్సరాలుగా నేను కూడా పేదలు, అనాథల సంక్షేమం కోసం అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తు ముందుకు సాగుతున్నానని ఈ సందర్భంగా ముద్దగౌని సుమన్‌గౌడ్ తెలిపారు.

# సింధు ప్రతిభ!!



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః 11వ హైదరాబాద్ త్యాగరాజ ఆరాధన మ్యూజిక్ ఫెస్టివల్ సీసీఆర్‌టీలో ఘనంగా నిర్వహించారు. సింధు 11వ గ్రేడ్ టెక్సాస్‌లో చదువుతుంది. వెస్ట్రన్ మ్యూజిక్ ఇనుస్ట్రుమెంట్‌పై కర్ణాటక సంగీతాన్ని ప్రదర్శించింది. ఏవీ కృష్ణప్రసాద్(మైసూర్) సంగీత గురువు. వారి వద్ద సింధు ఫ్లూట్ నేర్చుకుంటుంది. రఘునాయక, రామా నిన్ను, ఎందరో మహానుభావులు సంకీర్తనలను ఆమె కర్ణాటక సంగీతాన్ని వెస్ట్రన్ ఇనుస్ట్రుమెంట్‌పై ప్రదర్శించింది. ఆమె తండ్రి రవీంద్ర స్ఫూర్తినిచ్చారు. రవీంద్ర తండ్రి మార్గదర్శకత్వంలో సింధు క ర్ణాటక సంగీతాన్ని తొలిసారి వెస్ట్రన్‌మ్యూజిక్ ఇనుస్ట్రుమెంట్(వసూ)పై ప్రదర్శించింది!!

# రెసిడెన్షియల్ స్కూల్లో అంతర్జాతీయ బాలిక దినోత్సవం




హయత్ నగర్, మేజర్ న్యూస్: మండల పరిధిలో ని మునగనూరు ఎంజేపిటి బిసి ఉమెన్స్ రెసిడెన్షియల్ స్కూల్ అండ్ కాలేజ్ లో శనివారం అంతర్జాతీయ బాలిక దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా 14వ అదనపు మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్ట్ హయత్ నగర్ బార అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ బండి నరేష్, ఏజీపీ రామ్మోహన్, సత్యనారాయణ, ప్రవీణ్ కుమార్ హాజరై బాల్య వివాహాల గురించి, బాలికల చట్టాలపై అవగాహన కల్పించారు. పిల్లలు ఎలా ఉండాలి ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి అనే విషయాలను వివరించారు.